ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	ఏజంట్ ద్వారా రు. కన్సై.	పోస్టుద్వారా రు. కన్సై
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120275

సుస్వాగతం



డాక్టరు పి. ఎం. సామ్యూల్ డి. డి., పశ్చిమ దేశాలలో తమ తొమ్మిదవ మిషనరీ పర్యటనను ముగించుకొని తిరిగి వచ్చిన సందర్భంలో నేటి ఉదయం వారి కుటుంబ సభ్యులు, మిత్రులు అఖండ స్వాగతం యిచ్చారు. వీరు గుణదలలోని నియోన్ బైబిలు కళాశాల ప్రిన్సిపాల్. గుణదల, మద్రాసు రాష్ట్రంలోని కల్లుపట్టి వద్ద గల బాలుర అనాథ శరణాలయాల డైరెక్టరుగాను, ఇంగ్లీషు, తెలుగు, తమిళం, హిందీ భాషలలో వెలువడుతున్న "గాస్పెల్ ఇల్యూమినేటర్" సంపాదకులుగాను పనిచేస్తున్నారు. జర్మనీలో రెండు సంవత్సరాలపాటు వున్న వీరి కుమారుడు శ్రీ పి. స్టీఫెన్ సామ్యూలు కూడా వీరితో కలిసి వచ్చారు.

సంపుటి 3 :: సంచిక 233 | విజయవాడ, మార్చి 6, 1963 బుధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

13 వేల చదరపు మైళ్ల భూభాగం చైనాకు ధారాదత్తం

కరాచీ-పెకింగ్ సరిహద్దు ఒప్పందంపై లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

చైనా, పాకిస్తాన్‌లకు భారత ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణ తెలియజేసిందని వెల్లడి

కరాచీ, ఢిల్లీల మధ్య విద్వేషానుమానాలను తీవ్రతరం చేయడమే పెకింగ్ లక్ష్యమని విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 5—

పాకిస్తాన్ మ్యాపులను ఎవరైనా జాగ్రత్తగా పరిశీలిస్తే, చైనాతో అది కుదుర్చుకొన్న సరిహద్దు ఒప్పందంలో 13 వేల చదరపుమైళ్ళ భూభాగాన్ని ధారాదత్తం చేసినట్టు స్పష్టం కాగలదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో చెప్పారు.

ఈ ఒప్పందం కుదుర్చుకొన్నందుకు చైనా, పాకిస్తాన్ ప్రభుత్వాలకు ఇండియా తీవ్ర ఆక్షేపణ తెలియజేసిందని కూడా ప్రధాని వెల్లడించారు.

పాకిస్తాన్, చైనాలు ఇటీవల పెకింగ్‌లో సంతకాలు చేసిన సరిహద్దు ఒప్పందంపై శ్రీ హేమ్ బారువా, వినోద రాజకీయ పక్షాలకు చెందిన మరి పన్నెండుమంది సభ్యులు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ నోటీసుకు సమాధానంగా ఒక ప్రకటన చేస్తూ, ఆయన పై విధంగా చెప్పారు.

పాక్ సేషనల్ అసెంబ్లీ దానికి ఆమోదముద్ర వేయవలసిన అవసరం లేకుండా తెలుసు. ఈ ఒప్పందం వివరాలు పత్రికలలో వచ్చాయి. కరాచీలో పాకిస్తాన్ ప్రభుత్వం విశదల చేసిన ఒప్పందం ప్రతులను సభ్యులకు అందజేశాము.

"సరిహద్దు గుర్తింపులు జరగాలని పాకిస్తాన్ ప్రభుత్వం మొదటిసారిగా 1961 మార్చి 28వ తేదీన చైనాకు దౌత్య ప్రతినిధి ద్వారా ఒక లేఖ అందజేసింది. దానికి ఒక సంవత్సరం తర్వాత అంటే 1962 ఫిబ్రవరిలో చైనా లాంఛనంగా జవాబు ఇచ్చింది. ఈ విషయమై సంప్రతింపులు జరపడానికి అంగీకరిస్తూ 1962 మే 3వ తేదీన ఒక సంయుక్త ప్రకటన చేశారు.

"ఈపరిణామాలపై ఉభయ ప్రభుత్వాలకు మనము ఆక్షేపణ తెలియజేశాము. కాశ్మీర్ సమస్యపై 1962 మే 4వ తేదీన, జూన్ 22 వ తేదీన భద్రతాసంఘంలో చర్చ జరిగినప్పుడు ఈ పరిణామాలను దృష్టిలో వుంచుకొని భద్రతా సంఘంలో మన ప్రతినిధి ఇండియా వైఖరిని గురించి అధికారయుతంగా ఒక ప్రకటన చేశారు.

"కాశ్మీర్, తదితర సమస్యలపై ఇండో-పాకిస్తాన్ సంభాషణలు తరుగుతున్న సమయంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్, సింకియాంగ్‌ల మధ్య సరిహద్దు విషయమై సూత్రప్రాయంగా ఒప్పందం కుదిరిందని చైనా, పాకిస్తాన్ ప్రభుత్వాలు ప్రకటించాయి. ఆ ప్రకటన వెలువడిన వెంటనే కాశ్మీర్ పైకర్చలలో పాల్గొంటున్న ఇండియా ప్రతినిధివర్గం నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ ఇండియా వైఖరిని గురించి రావల్పిండిలో పాకిస్తాన్ మంత్రి భుట్టోకు స్పష్టం చేశారు. తర్వాత సంభాషణలు జరపడానికి గత జనవరిలో న్యూఢిల్లీ వచ్చినప్పుడు కూడా మరొకసారి మన వైఖరిని సర్దార్ స్వర్ణసింగ్ భుట్టోకు వివరించారు.

"1962 డిసెంబర్ 28 వ తేదీన పాకిస్తాన్, చైనాలు చేసిన సంయుక్త ప్రకటనకు గత జనవరి 28 వ తేదీన పాకిస్తాన్ ప్రభుత్వానికి మనము నిరసన తెలిపాము.

"పెకింగ్‌లో చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంపై సంతకాలు జరిగినప్పుడు భారత ప్రభుత్వం కరాచీలోమరొకసారి నిరసన తెలియజేసింది.

"సంప్రదాయ సిద్ధంగా వస్తున్న సరిహద్దు శ్రేణి ప్రాతిపదిక సరిహద్దు నిర్ణయానికి ఉభయ పక్షాలు అంగీకరించినవని ఆ ఒప్పందంలో పేర్కొన్నప్పటికీ, దాని ప్రాతిపదికగా ఈ ఒప్పందం జరగలేదు.

"కరాచీలో మన హైకమిషనర్‌కు పాకిస్తాన్ ప్రభుత్వం అందజేసిన మ్యాపుల ప్రకారం వాస్తవంగా పాకిస్తాన్ అధీనంలోవున్న రేఖ కిలిక్, మిటాగా, ఖుజెరాబ్ కనుమల మీదుగా వెడుతున్నది. తర్వాత అది జలాధారాలను వదలిసంప్రదాయసిద్ధమైన సరిహద్దు అయిన అఘిల్ శ్రేణి వెంబడికాని, కారకోరమ్ శ్రేణి వెంబడికాని వెళ్ళడంలేదు.

"వాస్తవానికి సంప్రదాయ సిద్ధమైన సరిహద్దురేఖ నైసర్గిక సరిహద్దు ఆధారంతో కాదు కొన్ని సందర్భాలలో అది ఉపనదుల మధ్యగా వెడుతున్నది. మరికొన్ని సందర్భాల పాణువులకు సగభాగం పైగా వెడుతున్నది. తర్వాత ఆరేళ్ళ కారకోరం కనుమ చేరింది.

"పాకిస్తాన్‌కు వాస్తవంగా ఆధీనంలో వున్న రేఖ సంప్రదాయ సిద్ధమైన శ్రేణికి దక్షిణంగా వెళ్ళి చైనాకు 1,600 చదరపు మైళ్ల ధారాదత్తం చేసింది.

"పాకిస్తాన్ పేర్కొంటున్న సరిహద్దు శ్రేణికి, చైనా సరిహద్దు శ్రేణికి మధ్య తేడా 3,400 చదరపు మైళ్ళని కరాచీ తెలియజేసింది తుదిఒప్పందంప్రకారం పాకిస్తాన్‌కు 1,350 చదరపు మైళ్ళ భూభాగం దక్కిందని, ఇందులో చైనా ఆధీనంలో వున్న 750 చదరపు మైళ్ల భూభాగం కూడా వున్నదని ఆ ప్రకటలో పేర్కొన్నారు. ఆ ఒప్పందం ప్రకారం చైనాకు 2,500 చదరపు మైళ్ళ భూభాగం దక్కింది.

[మిగతా 4 వ కాలంలో]

ఇండియాకు పశ్చిమ రాజ్యాల సైనిక సహాయం

వాగ్దానంచేసిన మేరకు అందుతున్నట్టు రాజ్యసభలో మంత్రి శ్రీ చవాన్ ప్రకటన

మార్చి 5—

ఇండియా రక్షణకు పశ్చిమ రాజ్యాలు వాగ్దానం చేసిన విధంగా సహాయం అందుతున్నదని రక్షణమంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

పశ్చిమరాజ్యాలు ఇండియాకు సహాయాన్ని గురించి ఎంతో హడావుడి చేస్తూన్నవని, కాని మనం అడిగిన పరికరాలను సప్లయి చేయలేదని కేంద్ర పౌరసమితి అధ్యక్షుడు చేసిన ప్రకటన ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అని శ్రీ భూపేష్‌గుప్తా అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ రక్షణ మంత్రి పై విధంగా తెలియజేశారు.

ఇండియాలో విమాన స్థావరాలను ఏర్పరచుకొన్న తర్వాత మన రక్షణ బలాలకు తోడ్పడడానికై పశ్చిమ రాజ్యాలు తమ విమానాలను, పైలట్లను ఇక్కడకు పంపుతారని అమెరికన్ పత్రికలేనిన అంతనాలను గురించి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నిరేన్ ఘోష్ ప్రస్తావించగా, అవి వాస్తవానికి దూరమని శ్రీ నెహ్రూ అభివర్ణించారు.

వాషింగ్టన్ పత్రికకు ప్రధాని నెహ్రూ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో, పశ్చిమ రాజ్యాల సైనిక సహాయంపై తన అసంతృప్తిని పత్రికలలోనివారని పత్రికలలో వచ్చిన వార్తలు కూడా పూర్తిగా అబద్ధమని శ్రీ నెహ్రూ వివరించారు.

ఈ ఇంటర్వ్యూపై వచ్చిన వార్తలను గురించి శ్రీ భూపేష్ గుప్తా ప్రస్తావించారు.

శ్రీ నెహ్రూ దీనికి సమాధానమిస్తూ, తనకు అటువంటి వార్తలేవీ కనపడలేదనీ, అటువంటి వార్తలయితే వస్తే అవి పూర్తిగా అబద్ధమని చెప్పారు.

అమెరికా సైనిక సహాయ కార్యక్రమం కింద, ఇండియాకు సైనిక పరికరాల సప్లయి విషయంలో న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయానికి, అమెరికా సైనిక నిపుణుల సంఘం కూడా సహకరిస్తున్నదని శ్రీ ఎస్. ఎస్. అయ్యర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా రక్షణ మంత్రి శ్రీ చవాన్ తెలియజేశారు. ఈ సంఘంలో 43 మంది అధికారులు వున్నారని ఆయన చెప్పారు.

నేటో, లేకసియాటోలవంటి వాటిపరంగా పై మనం సహాయం స్వీకరిస్తున్నామా? లేక వాణిజ్య పద్ధతిపై పరికరాలను కొనుగోలు చేసుకొంటున్నామా? అని శ్రీ నిరేన్ ఘోష్ ప్రశ్నించగా, సహాయరూపంలోనే మాత్రమే వాటిని మనం స్వీకరిస్తున్నామని శ్రీ చవాన్ వివరించారు.

ఇంతవరకు సప్లయిచేసినవి, ఇకముందు సప్లయికానున్న సైనిక పరికరాలను గురించి వివరాలు తెలియజేయడానికి ఆయన నిరాకరించారు.

సైనిక నిపుణుల సంఘం పనిచేస్తుండగా, రహస్యాలు బయటకు పొక్కకుండా తగు చర్యలు తీసికొనబడినవా? అని శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించగా, "ఔనని" శ్రీ చవాన్ సమాధానమిచ్చారు.

స్వాతంత్ర్యానికి మీ పెట్టుబడి రక్షణ బాండ్లు

వైమానికులకు శిక్షణ

దేశంలో అయిదు కేంద్రాలు ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 5 — భారతీయ వైమానిక దళం సభ్యులకు ప్రాథమిక శిక్షణను యివ్వడానికి మద్రాసు, బొంబాయి, ఢిల్లీ, కాన్పూర్, నాగపూర్‌లను ఎన్నిక చేశారని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రతి అభ్యర్థికి 30 గంటలపాటు విమానం నడపడంలో ఈ కేంద్రాలలో శిక్షణ యిస్తారని ఆయన అన్నారు.

ఏడు కెనడా విమానాలు

త్వరలో ఇండియా చేరనున్నట్టు ప్రకటన

ఆట్టావా, మార్చి 5—రెండుడ కోటాలు, ఒకే ఇంజను వుండే అయిదు రవాణా విమానాలను ఇండియాకు తాము పంపనున్నట్టు కెనడా వైమానిక దళం నిన్న ప్రకటించింది.

డకోటా విమానాలు రెండు కొన్ని వారాలలో ఇండియాకు వస్తాయి. మిగిలిన రవాణా విమానాలు అయిదు, ఏప్రిల్ నెలలో నౌకల ద్వారా పంపబడతాయి.

చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికై ఇండియాకు సైనిక సహాయ పథకం కింద కెనడా వైమానిక దళం ఇప్పటికే ఆరు డకోటా విమానాలను ఇండియాకు పంపింది.

ఇండియా రక్షణావసరాలపై, అమెరికా కామన్‌వెల్త్ దేశాల ప్రతినిధులు జరుపుతున్న సర్వే పూర్తి అయేటంతవరకు మరికొన్ని పరికరాలు ఇండియాకు పంపబడక పోవచ్చునని కెనడా వైమానిక దళం ప్రకటించింది.

ప్రభుత్వ శాఖలపై విపరీతమైన ఖర్చు

ఆదాయం పెరిగినా, ప్రయోజనం వుండడం లేదని శ్రీ తెన్నేటి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 5—

1961-62 నుంచి ఇప్పటివరకు భూమిశిస్తు ద్వారా ప్రభుత్వాదాయం ఏడు కోట్లు అదనంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ యంత్రాంగంలో ఖర్చు విపరీతంగా పెరిగిపోయినందున దాని ఫలితం కనిపించడం లేదని నేడు అసెంబ్లీలో రెవిన్యూ శాఖ పద్దుపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శించారు.

నేడు జరిగిన చర్చలో మొత్తం 24 మంది సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి పెచ్చుపెరిగిపోయిందని, ముఖ్యంగా రెవిన్యూ శాఖలో మరీ ఎక్కువగా వున్నదని సభ్యులు విమర్శించారు.

అనధికారుల ఉత్తరాలకు సెక్రటేరియట్ స్థాయిలో జవాబులు వస్తున్నప్పటికీ, జిల్లా, తాలూకా స్థాయిలలో మాత్రం బొత్తిగా జవాబులు రావడం లేదని సభ్యులు ఫిర్యాదు చేశారు.

వీటి విషయంలో నిర్దిష్టమైన ఉదాహరణలివ్వడం కష్టమని, ప్రభుత్వమే సి.ఐ.డి.ల ద్వారా పరిశోధన జరిపించాలని వీరు సూచించారు.

ఆత్మయిక పరిస్థితి పేరిట గ్రామాధికారుల జీతాల హెచ్చింపు సమస్యపై నిర్ణయాన్ని వాయిదా వేయడంవల్ల తీవ్ర పరిణామాలు ఏర్పడవచ్చునని వీరు హెచ్చరించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ, 1961-62 నుంచి ఇప్పటి వరకు భూమిశిస్తు ద్వారా ఏడు కోట్ల రూపాయల ఆదనపు ఆదాయం ప్రభుత్వానికి లభిస్తున్నదని, కాని ప్రభుత్వం యంత్రాంగంపై ఖర్చు పెరిగినందున ఆ ఆదాయం ఫలితం కనిపించడం లేదని చెప్పారు.

ఏలేరు రిజర్వాయర్ స్కీము ఏనాడో తయారైనప్పటికీ, ఇంతవరకు పని ప్రారంభించలేదని. అయినా దానికింద భూమిని రెండు పంటలు పండేదిగా పరిగణించి, తదనుగుణంగా పన్ను విధిస్తున్నారని ఆయన విమర్శించారు.

కాల్వ దిగువ భూములలో ఒకే పంట పండుతున్న రెండు పంటలు పండుతున్నట్టు శిస్తులు విధిస్తున్నారని, ఇది అన్యాయమని ఆయన అన్నారు.

అదనపు శిస్తు వసూళ్లలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు నిర్దిష్టంగా లేవనుచు, ఇలా జరుగుతున్నదని ఆయన చెప్పారు.

శిస్తు బకాయిల వసూలులో నిర్బంధం జరుగుతున్నదని, రెండు నెలలలో అయిదు కోట్ల రూపాయలు వసూలు చేయడాన్నిబట్టే ఈ విషయం స్పష్టమౌతున్నదని ఆయన పేర్కొన్నారు.

గ్రామోద్యోగుల జీతాల హెచ్చింపు విషయంలో ఆలస్యం జరిగితే, కొత్త సాంఘిక సమస్య ఏర్పడగలదని ఆయన హెచ్చరించారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ పన్నుల భారం మోయ

[మిగతా 2 వ పేజీలో]

నైజాం నవాబు వద్దవున్న బంగారం నిల్వలు

శ్రీ మురార్జీ దేశాయ్ వివరణ

హైదరాబాద్, మార్చి 5 — ఒకప్పుడు ప్రపంచంలో అత్యధిక సంపన్నుడుగా పేరుపొందిన నైజాం నవాబు. 1958 వ సంవత్సరంలో తనవద్ద ఏడుకోట్ల రూపాయల విలువగల బంగారం వున్నట్టు ప్రకటించారు.

నిన్న జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ మురార్జీ దేశాయ్ పై విధంగా సమాధానమిస్తూ, అప్పుడు ఆ నిల్వల ప్రకటనపై నైజాం నవాబుకు ప్రభుత్వం ఋణం ఇచ్చిందని వెల్లడించినట్టు తెలుస్తున్నది.

"చక్కెరపై కంట్రోల్‌ను విధించే ప్రశ్న లేదు"

లోకసభలో ఉపమంత్రి శ్రీ థామస్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5—

చక్కెరపై కంట్రోళ్ళను తిరిగి విధించే సమస్య లేదని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడు లోకసభలో స్పష్టం చేశారు.

అయితే వినియోగదారుల ప్రయోజనాలమయం అంతే వుండవచ్చునని ఆయన అన్నారు.

1963లో 4.5 లక్షల టన్నుల చక్కెర ఎగుమతి అయ్యే అవకాశం వున్నదని ఆయన చెప్పారు.

మరికొన్ని ప్రశ్నలకు మంత్రి శ్రీ థామస్ సమాధానమిస్తూ, తృతీయ పణికలో 35 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చేయాలని నిర్దేశింపబడినదని, అందువల్ల 33.5 లక్షల టన్నుల ఉత్పత్తికి అప్పుడే లైసెన్సులుకూడా యివ్వడం జరిగినదని అన్నారు.

చెరకు ఎక్కువ దిగుబడికి ప్రభుత్వం తగు చర్యలను తీసికొన్నదని శ్రీ సింధే చెప్పారు.

పెరూలోని గ్రామంలో కొండచరియ విరగడంవల్ల నాలుగువందలమంది మరణించినట్టు వెలువడినవార్త నిజంకాదని కేంద్ర ప్రభుత్వం ఖండించినట్టు లీమా వార్త.

[3 వ కాలం తరువాయి]

"1962లో పాకిస్తాన్ ప్రచురించిన మ్యాపులను పరిశీలించి నప్పటికే సింకియాంగ్ భూభాగానికి చెందిన 11 వేల చదరపు మైళ్ళ కాశ్మీర్‌లో భాగంగా నున్నట్టు స్పష్టపడుతుంది. ఈ ఒప్పందాన్ని అనుసరించి పాకిస్తాన్ 13 వేల చదరపు మైళ్ళ భూభాగాన్ని చైనాకు అప్పగించిందని స్పష్టమౌతున్నది."

చైనీయులు అపహరించిన ఆస్తి విలువ

4.01 కోట్ల రూపాయల వరకు వుండవచ్చునని శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5— ఇటీవల సరిహద్దులో జరిగిన పోరాటసందర్భంగా చైనీయులే అపహరింపబడిన సైనిక పరికరాలు, ధనం, ఆహారం, వస్త్రాలు మున్నగు వస్తువుల విలువ 4.01 కోట్ల రూపాయల వరకు వుంటుందని ఇంతవరకు లభ్యమైన వివరాలవల్ల తెలుస్తున్నట్టు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న లోకసభలో శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిచ్చారు.

సుమారు 50 లక్షల రూపాయలు విలువగల వస్తువులను ఇండియాకు చైనా తిరిగి పంపివేసిందని ఆయన చెప్పారు.

శ్రీ వై. బి. చవాన్

17వ తేదీన నాగభూమి సందర్శించ గలరట

కోహిమా, మార్చి 5— నాగభూమి ప్రధానాధికారి శ్రీ పి. షిలుఆవో ఆహ్వానంపై కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈనెల 17వ తేదీన నాగభూమి సందర్శించనున్నారు.

సర్వసేనాధిపతి జనరల్ చౌధురితో కలిసి నాగభూమిలో తనపర్యటన సందర్భంలో శ్రీ చవాన్ మూడుజిల్లాల ప్రధాన కేంద్రాలలో జరిగే మూడు బహిరంగ సభలలో పాల్గొంటారు.

పాకిస్తాన్-చైనా సరిహద్దు ఒప్పందం

పెకింగ్ విస్తరణ విధానానికి నిదర్శనమని భారత ప్రభుత్వం స్పష్టీకరణ

న్యూఢిల్లీ మార్చి 5—

తన విస్తరణ యత్నంలో ఒక భాగంగా పొరుగు దేశాల వివాదంలో తల దూర్చడానికే పాకిస్తాన్‌తో చైనా సరిహద్దు ఒప్పందం కుదుర్చుకున్నదని పెకింగ్ ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం తీవ్రంగా నిరసన తెలియజేసింది.

చైనా - పాకిస్తాన్‌లు కుదుర్చుకొన్న "అక్రమ" సరిహద్దు ఒప్పందంపై పెకింగ్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం మార్చి 8 వ తేదీన పంపిన లేఖలో పై విధంగా తెలియజేసింది.

న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయానికి ఈ లేఖ అందజేయడం జరిగింది.

ఈ సరిహద్దు ఒప్పందంద్వారా కాశ్మీర్ సమస్యపై ఇండియా - పాకిస్తాన్‌ల మధ్యవున్న విభేదాలను తనకు అనువుగా ఉపయోగించుకొనాలని పెకింగ్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలుపుతూ భారత ప్రభుత్వ చేసిన ప్రకటనకు సమాధానంగా ఫిబ్రవరి 2 వ తేదీన చైనా పంపిన లేఖకు దీనికి సమాధానంగా పంపారు.

ఇండియా-చైనా, ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలను చెడగొడుతున్న బాధ్యత చైనా ప్రభుత్వానిదేనని. ఇండియాది కాదని ఈ లేఖలో తెలియజేయబడింది.

కొన్ని పశ్చిమరాజ్యాల ప్రోద్బలంతో చైనా వ్యతిరేక ప్రచారంలో పాల్గొనవలసిందిగా పాకిస్తాన్‌ను వత్తిడిచేయడానికి ఇండియా తీవ్రవృషి సాగిస్తున్నదని చైనా ప్రభుత్వం చేసిన ఆరోపణలుకూడా నిరాధారమనీ పూర్వమే ట్రిబ్యునల్ తమ తీర్పును యిచ్చినదనీ.

గెజిటెడ్ అధికారులపై ఆరోపణలు

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మార్చి 5—ఉత్తర ప్రదేశ్ క్రమశిక్షణ నిబంధనలక్రింద గెజిటెడ్ అధికారిపై మోపబడిన అభియోగాలను పరిపాలన ట్రిబ్యునల్ దర్యాప్తు చేయాలని ఆ అధికారి కోరినట్టయితే గవర్నరు ఆ అభ్యర్థనను తప్పకుండా అంగీకరించాలనుచు సుప్రీంకోర్టు నేడు తీర్పు నిచ్చింది.

శ్రీ జోగీందర్‌సింగ్ అనే తహసీల్దార్‌పై కొన్ని ఆరోపణలు రాగా వాటిని ట్రిబ్యునల్ దర్యాప్తుకు నివేదించారని. అయితే ట్రిబ్యునల్ ఆ ఆరోపణలు సక్రమమైనవికావని ట్రిబ్యునల్ తీర్పు నిచ్చింది.

అదనంగా మరికొన్ని ఆరోపణలు ఆ అధికారిపై మోపారు. అయితే ఈ ఆరోపణలు ట్రిబ్యునల్‌కు నివేదించక పూర్వమే ట్రిబ్యునల్ తమ తీర్పును యిచ్చినది.

లోకంతీరు

"పద్నాలుగు క్యారట్లు కనుకనే, రెండు గొలుసులు చేయించాను. ఇంకా కోపం దేనికి?"

1963 మార్చి 6 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ ఏకాదశి
ఏకాదశి: పగ 3-49
మనర్వసు: ఉ॥ 8-30
వర్జ్యం: సా॥ 4-52 నుంచి 6-33 వరకు

* * *

1963 మార్చి 7 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ ద్వాదశి
ద్వాదశి: పగ 9 22
షష్ఠమి: పగ 9-38
వర్జ్యం: రా॥ 11-16నుంచి 12-57వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

రాష్ట్రం అవసరాలు

రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికై తలపెట్టిన చర్యలను ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నిన్న అసెంబ్లీలో వివరించారు. వీటిలో పేర్కొన దగినది, ప్యాకేజీ ప్రోగ్రామ్‌ను మరొక పది జిల్లాలలో ప్రవేశపెట్టాలన్న సంకల్పం. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ స్కీము సఫలం కావడం దృష్ట్యా దానిపై పెట్టిన ఖర్చు సద్వినియోగమే కాగలదు.

గత సంవత్సరంలో కంటె ఎరువులను అధికంగా సరఫరా చేయదలచినట్టు, తెగుళ్ళ నివారణ పథకాలకు కేంద్రంతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నూటికి 25 వంతులు సబ్సిడీ ఇవ్వనున్నట్టు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఎరువులను సరఫరా చేయడంతో సంతృప్తి పడక, అవి రైతులకు సకాలంలో, సక్రమంగా పంపిణీ కావడం లేదన్న ఫిర్యాదు రాకుండా ప్రభుత్వం చర్యలు గైకొనడం అవసరం. పంట చేలపై విమానాల ద్వారా క్రిమి సంహార కౌషధాలను చల్లడం ప్రయోజనకరమైన కార్యక్రమమని ఇటీవలి ప్రయోగాలవల్ల తేలింది. కనుక, రాష్ట్ర ప్రభుత్వం తగినన్ని హెలికాప్టర్లను సంపాదించి, ఈ పథకాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలి.

వ్యవసాయాభివృద్ధికి ఎన్ని చర్యలు గైకొన్నా, గత సంవత్సరంలో అనుభవాన్ని బట్టి, వరదల కారణంగా అంతా వృథా కాగలదని స్పష్టమైంది. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో అతివృష్టి వల్ల ఎకరా రాలబడి బాగా దెబ్బతిన్నది. కనుక, ప్రభుత్వం తమ దృష్టిని ప్రధానంగా కేంద్రీకరించవలసింది వరదల నిరోధక పథకాలపైనే. ఏటేటా పునరావృత్తమవుతున్న ఈ బెడద నివారణకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసినా సమర్థనీయమే కాగలదు.

రాష్ట్ర పరిస్థితి వ్యవసాయ రంగంలోకంటె పారిశ్రామిక రంగంలోనే మరింత అధ్వాన్నంగా వున్నది. అసెంబ్లీలో నిన్న ముఖ్యమంత్రి చేసిన ప్రసంగాలు మొత్తంమీద నిరాశాజనకంగా వున్నాయి. మన అవసరాలను కేంద్రం గుర్తించేట్టు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న యత్నాలు దాదాపు అన్నీ విఫలమవుతున్నాయి. కేంద్ర పరిశ్రమలలో తొమ్మిదింటిని మనరాష్ట్రంలో స్థాపించవలసిందిగా కోరగా, రెండింటిని మాత్రమే కేంద్రం ఆమోదించింది. మిగతా వాటిలో చిన్న కార్ల నిర్మాణ పథకాన్ని అసలే వాయిదావేసి, భారీ మెషీన్ డీసెల్ ఇంజన్ల కర్మాగారాన్ని మద్రాసుకు కేటాయించింది. రాష్ట్రంలో అణువిద్యుత్కేంద్రం స్థాపన విషయమై జరిగిన పరిశీలన చివరకు ఏమి కాగలదో తెలియదు అదేవిధంగా రక్షణ పరిశ్రమల స్థాపన విషయమై మన కోరికకు కూడా సమాధానం రాలేదు.

పోతే, విద్యుచ్ఛక్తి కొరత సయికం ఆందోళన కారణమే. తృతీయ ప్రణాళిక అంతానికి మనం పెట్టుకున్న లక్ష్యాలు నెరవేరితే మన మొత్తం విద్యుదుత్పత్తి 500 మెగావాట్లు మాత్రమే కాగలదు. మద్రాసుకు లభ్యం కాగల 1500 మెగావాట్లతో పోల్చితే గాని ఈ విషయంలో మనమెంత వెనుకబడివున్నది అర్థం కాదు. ఈ కారణం చేతనే శ్రీశైలం హైడెల్ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్య మేర్పడుతున్నది. శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు తమ తక్షణ ధ్యేయాలని, వాటి విషయమై తమ ప్రయత్నలోపం లేదని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను శంకించవలసిన అవసరం లేదు. మైసూరు, మహారాష్ట్రల పేచీ కారణంగానే కేంద్రం వీటిని ఇంత వరకు మంజూరు చేయడం లేదు. వీటి సాధనకు కొందరు సూచించినట్టు ప్రజాందోళన ప్రారంభించడం ప్రస్తుత పుత్యయిక స్థితిలో సముచితం కాదు. ఇతరులకు మనవాదంలోని సహేతుకత్వాన్ని నచ్చచెప్పడం ద్వారా, తదితర సామరస్య పద్ధతుల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకొనాలి. ఇట్టి గట్టి ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేయగలదని, ఆ ప్రయత్నం సఫలం కాగలదని ఆశిస్తున్నాము.

కాశ్మీర్‌పై ఇండో-పాక్ చర్చలు

ఫలప్రదం కాగలవని టాల్బట్ ఆశాభావం

వాషింగ్టన్, మార్చి 5 — అమెరికా విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ ఫిలిప్ టాల్బట్ నిన్న రాత్రి ఇక్కడ మాట్లాడుతూ ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ సమస్యపై జరుగుతున్న చర్చలు దీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా వున్న ఈక్లిష్ట వివాదంపై జరుగుతున్న తీవ్రమైన చర్చలుగా అభివర్ణించారు.

శ్రీ టాల్బట్ నిన్న రేడియో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఈ చర్చలు విజయవంతం కాగలదని ఆశిస్తున్నానన్నారు.

ఉత్తర దిశనుంచి వచ్చే దాడులనుంచి మొత్తం ఉపఖండం పరిరక్షణకు ఇండియా-పాకిస్తాన్‌లు ఒప్పందం కుదుర్చుకొనే సమస్యలతో కాశ్మీర్ సమస్యకో ముడివడి వున్నదని ఆయన చెప్పారు.

[1వ పేజీ తరువాయి]

రావిదిగా వున్నదని. చంటలు కూడా బాగా దెబ్బతిన్నవని అన్నారు.

ఈ పరిస్థితిలో రైతులపై పన్నుల భారం పెంచడం అన్యాయమని ఆయన చెప్పారు.

ఈ మేడాది జమీందార్లకు నష్ట పరిహారం కింద కోటి 45 లక్షల రూపాయల విన్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని. ఈ చెల్లింపును వాయిదా వేసి, ఆ మొత్తాన్ని ప్రణాళిక అమలుకు వుపయోగించు కోవచ్చునని ఆయన సూచించాను.

జిల్లా స్థాయిలో అనధికారులతో అధికారులు ఏమీ సహకరించడం లేదని ఆయన నిర్యాదు చేశారు.

శ్రీ టి. వల్లారెడ్డి (యు.సి.ఎఫ్) ప్రసంగిస్తూ పరిపాలనా సంబంధమైన చిక్కులను తొలగించడంలో సూచన లివ్వడానికి జిల్లా స్థాయిలో ఒక అనధికార సలహా సంఘాన్ని సయమించాలని సూచించారు.

శ్రీ కొత్తపల్లి పున్నయ్య (కాంగ్రెసు) మాట్లాడుతూ బంజరుభూములను సైనికులకు లజ్జ్యచేయాలన్న వుద్దేశ్యంతో వాటిని యితరులకు కేటాయించడాన్ని ప్రభుత్వంవాయిదా వేసిందని. కాని కసీసం పెండింగులో వున్న కేసుల విషయంలోనైనా ఈ వాయిదాను పక్కనపెట్టాలని ఆయన అభ్యర్థించాడు.

శ్రీయుతులు ఎన్. వెంకటస్వామి, రామచంద్రరావు దేశపాండే, వి. హెచ్. నాగభూషణరావు, వాసుదేవరావు, టి. విరాఘవులు, వి. వి. రమణారెడ్డి ప్రభృతులు ప్రసంగిస్తూ గిరాజనాకారుల సమస్యను విద్వేషత్వం చేయరాదని హెచ్చరించారు.

శ్రీ వి. కె. ఆంజనాయుడు రెడ్డి మాట్లాడుతూ తమ భూముల సర్వే సెటిలుమెంటు వెంటనే జరగాలని సూచించారు.

యువకవి శ్రీ సి. నారాయణరెడ్డికి గుంటూరులో జరిగిన సన్మాన సభలో హిందూ కాలేజి విద్యార్థులు తరపున అయిదు వేల రూపాయల పర్సు సమర్పిస్తున్నప్పటి చిత్రం

పాకిస్తాన్-చైనా సరిహద్దు ఒప్పందం

సమితి పాత్రపై పార్లమెంటు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 5—పాకిస్తాన్, చైనాలు సరిహద్దు ఒప్పందంపై సంతకాలు చేయడం, జమ్ము-కాశ్మీర్ భూభాగంలోని 2000 చదరపుమైళ్ళ భూభాగాన్ని ధారాదత్తం చేయడం వల్ల యుద్ధ విరమణ శేజీజైసమితి పరిశీలకులు పర్యవేక్షణ జరపడానికి ఏమీ మిగులలేదని జమ్ము-కాశ్మీర్ నుంచి ఎన్నికైన ఇద్దరు పార్లమెంటు సభ్యులు నిన్న వ్యాఖ్యానించారు.

ఈ సభ్యులు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ సరిహద్దు ఒప్పందంపై పాకిస్తాన్, చైనాలు సంతకాలు చేయకుండా నిరోధించలేక పోవడంద్వారా సమితి యథాతథస్థితిని పరిరక్షింపలేక పోయారని విమర్శించారు.

జమ్ము, కాశ్మీర్‌కు చెందిన ఈ భూభాగం నుంచి ఇంక సమితి పరిశీలకులు తొలగిపోవడం మంచిదని, తాము అభిప్రాయ పడుతున్నామని ఈ ప్రకటనపై సంతకాలు చేసిన పార్లమెంటు సభ్యులు శ్రీ నజీర్ హుస్సేన్ సమ్మాని, శ్రీ ఇంద్రజిత్ మల్హోత్రాలు తెలియజేశారు.

పి.సి.సి. కార్యదర్శుల సమావేశం

మార్చి 17, 18 తేదీలలో ఢిల్లీలో ఏర్పాటు

తిరుపతి, మార్చి 5— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మార్చి 17, 18 తేదీలలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల ప్రధాన కార్యదర్శుల, ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశం న్యూఢిల్లీలోని ఎ. ఐ. సి. సి. కార్యాలయంలో జరుగుతుంది. వివిధ రాష్ట్రాల కాంగ్రెసు కార్యదర్శులు, రిటర్నింగ్ ఆఫీసర్లు తమతమ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలతో చర్చించి ఎన్నిక ముసాయిదాలను రూపొందించు కొని రావాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదేశించారు.

కాంగ్రెస్ సంస్థకు నామబంధించిన ఎన్నికలపై నిషేధాన్ని ఏ ఐ సి. సి. వర్కింగ్ కమిటీ తొలగించి వేసింది.

ఇలావుండగా ప్రాథమిక, కార్యకర్త సభ్యుల జాబితాలను పూర్తి చేయాలని వంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా కాంగ్రెస్ కమిటీలకు ఆదేశించింది.

నాట్యాచార్య కోరాడ: కూచిపూడి నాట్యం

భారతీయ నృత్య సంప్రదాయాలలో కెల్లా మహోన్నతమైనవి కూచిపూడి నాట్యం. భారత సంస్కృతిని తీర్చిదిద్దినట్టు ప్రేక్షకులకు సుస్పష్టంగా అందించేది కూచిపూడి నాట్యం. అంగిక, వాచిక, సాత్విక, ఆహార్య అభినయములను మిళితం చేస్తూ నృత్య, నృత్తములలో కూచిపూడి నాట్యం అలరారుతున్నది.

ఆంధ్రుల ఆత్మరూప సంపదయైన ఈ కూచిపూడినాట్యం, ఆదరణలేక, అడుగంటి, జీర్ణావస్థలో పడివున్న సమయంలో నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు బాలా కృషి చేసి దాన్ని వెలుగులోకి తెచ్చారు. యువకుడు, విద్యాదికుడు, ఉత్సాహవంతుడు అయిన శ్రీ కోరాడ తాను నర్తించడమేగాక, ప్రముఖ నర్తకీమణులైన కుమారి యామినీ కృష్ణమూర్తి, శ్రీమతి ఇంద్రాణి రహమాన్, రీటాఫర్జీ,

హైదరాబాదులో రవీంద్ర భారతి, రోటరీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యాన శ్రీ కోరాడ బృందం ప్రదర్శన లిచ్చారు. మంత్రులు శ్రీ యం. ఆర్. అప్పారావు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారలు వరుసగా ప్రదర్శనాలకు అధ్యక్షత వహించారు. కోరాడ శివతాండవ నృత్యంలో ప్రదర్శనం ప్రారంభించారు.

శ్రీ

బి. నారాయణ శర్మ

శ్రీ గోపీకృష్ణ, బలిరాము, కుమారి జయశ్రీ మున్నగువారికి కూచిపూడి నాట్యం నేర్పి మిక్కిలి వ్యాప్తిలోకి తెచ్చారు. భారతదేశం నలుమూలలలో ప్రదర్శించడమేగాక విదేశాలలో ప్రప్రథమంగా కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించిన ఘనతను దక్కించుకొన్నారు. యునెస్కోవారి ఆధ్వర్యాన పారిస్ నగరంలో 1960 లో జరిగిన అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాలలో ప్రపంచపు ఉత్తమ నర్తకుడుగా ఎన్నికై భరత నృత్యానికి ఎనలేని కీర్తిని కూచిపూడి నాట్యంద్వారా సంపాదించారు.

శ్రీ కోరాడ బృందం మొన్న ఆంధ్రరాజధాని హైదరాబాదులో రెండు ప్రదర్శనాలు రక్షణ నిధికై యిచ్చారు. శ్రీ కోరాడ, శ్రీమతి యింద్రాణి రహమాన్‌గార్లు తమ బృందంతో యింతవరకు దేశం నలుమూలల రక్షణ నిధికై పెక్కు ప్రదర్శనా లిచ్చి సుమారు 16 లక్షలు రూపాయల వరకు సేకరించారు. ఇంతవరకు ఏ కళాకారుడు గాని, కళాబృందంగాని చేయలేనట్టి మహోన్నత కార్యాన్ని శ్రీ కోరాడ చేశారు.

రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీలో ఇనుము, ఉక్కు ఉత్పత్తి ఫిబ్రవరి నెలలో పెరిగినట్టు అధికారులు మార్చి నాలుగవ తేదీన ప్రకటించారు.

ప్రపంచ రాజకీయాలు

కెనడా సంక్షోభం-డీఫెన్ బేకర్ పాత్ర ఎంతవరకు?

ప్రపంచంలో అనేక ప్రదేశాలలో అతి ముఖ్యమైన సంఘటనలు ఒకేసారి సంభవించవు. పైగా ఆ సంఘటనలు అదృష్టకరమైనవి కాకపోవచ్చు. కాని కెనడాలో ఇటీవల సంభవించిన సంక్షోభం, తుదకు పార్లమెంటు కూడా రద్దుకావడం అందరి దృష్టిని అటువైపునకే కేంద్రీకరించింది. అయితే ఇందుకు సహేతుకమైన కారణాలు లేకపోలేదు.



గత సాధారణ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి శ్రీ డీఫెన్‌బేకర్ చెప్పుకొనదగినంతగా వలుకుబడిలేని ప్రభుత్వానికే నాయకత్వం వహించడం జరిగింది. పైగా ఈప్రభుత్వం మనుగడకూడా, చిత్తచాపల్యంగల 'సోషల్' క్రెడిట్ పార్టీ నాయకులు బలపరచడంపైనే ఆధారపడవలసి వచ్చిందన్న విషయాన్ని తప్పక అంగీకరించాలి.

రాజకీయ పరిభాషలో చెప్పవలెనంటే, డీఫెన్‌బేకర్ ప్రభుత్వం మనుగడ ఆది నుంచి గడ్డుగానే వుండడం సంభవించింది.

అయినప్పటికి ఎన్ని క్లిష్ట సమస్యలు ఎదురైనా ఈ ప్రభుత్వం వాటిని అధిగమిస్తూనే వస్తున్నది. కాని రక్షణ విధానానికి సంబంధించి సమస్య విషయంలో తీవ్ర పరిస్థితి ఎదుర్కొనవలసివచ్చింది. అసలు ఏ దేశంలో ఏ ప్రభుత్వానికైనా గడ్డు సమస్యలు ఎదురయ్యేది రక్షణ విధానాన్ని అనుసరించడంలోనేనని చెప్పక తప్పదు.

డీఫెన్ బేకర్ ప్రభుత్వం పతనం కావడానికి తాను నాయకత్వం వహిస్తున్న కన్సర్వేటివ్ పార్టీలో చీలికలు రావడమే ప్రధాన కారణం.

వైమానిక రక్షణలో అమెరికా అణ్వస్త్రాలను కెనడా కిలిగివుండడం అవసరమా? కాదా? అనేది ముఖ్యమైన సమస్యగా రూపొందింది.

రక్షణ విధానంపై పార్లమెంటులో జరిగిన తర్కల సందర్భంలో, ప్రతిపక్షాలవారు ప్రభుత్వ పక్షాన్ని రెండు సార్లు ఓడించినప్పుడు కూడా పై సమస్య ప్రధానంగా దర్శనీయాంశం కాలేదు.

అంతేగాక, డీఫెన్‌బేకర్, అణ్వస్త్రాల విషయంలో అమెరికా వత్తిడికి లొంగిపోయారుగనగా. తన మంత్రివర్గ సహచరులతో వివాదాలు మేల్పడినప్పటికి, అందునా ముఖ్యంగా మాజీ రక్షణ మంత్రి శ్రీ డగ్లస్ హార్నెస్ రాజీనామా అనంతర పరిస్థితికి కలిగినదనిగాని ఎవరు అపోహపడ నవసరం లేదు.

కెనడా అణ్వస్త్రాలను కలిగివుండవలెనా? లేదా? అనే సమస్య ఇటీవల తలయెత్తినదే. కాని అక్కడి రాజకీయ సంక్షోభం మాత్రం నిన్న మొన్నటిదికాదు. చాలా కాలంగా వుంటున్నదే. అణ్వస్త్రాలను కలిగివుండడానికి చాలదేశాలు తాపత్రయ పడుతున్నాయి. కాని కెనడాకు మాత్రం ఈ విషయంలో భిన్నాభిప్రాయం వున్నట్టు కనుబడుతున్నది.

అణ్వస్త్రాలను కలిగి వుండకుండాను, అటువంటి సందర్భలలో తటస్థంగాను, ప్రపంచ వ్యవహారాలలో సముచితమైన పాత్ర నిర్వహించాలని కెనడా భావిస్తున్నది. ఈ వైఖరినే కెనడాలోని రాజకీయ పక్షాలన్నీ ఇటీవలికాలం వరకు అంగీకరించాయి.

1957లో నాటోకూటం ప్రధాన కార్యాలయంలో, కూటం విధానాన్ని కొత్తగా రూపొందించినప్పటినుంచి కెనడా రాజకీయ రంగంలోకూడా నూతన వాణిజాలు రావడం ప్రారంభమైంది.

నాటోకూటం దేశాలకు కేంద్రంలోవున్న ప్రదేశాలలోగల సైన్యాలకు అణ్వస్త్రాలను తప్పక అందజేయాలని కూటం ప్రధాన కార్యాలయం ప్రతిపాదించింది. నాటోలో కెనడా ప్రతినిధికూడా ఈ ప్రతిపాదనకు అభ్యంతరం చెప్పలేదు.

అయితే కెనడాలో వచ్చిన ఊగిసలాట భావానికి కారణం, దేశంలోను, యూరప్‌లోని నాటో సైన్యంలోగల కెనడా దళాల విషయంలోను ఆయుధాలను పునర్వ్యవస్థీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టదమేనని చెప్పవలసి వుంటుంది. ఈ ఆయుధాలనేగాక, వీటికితోడుగా అణ్వస్త్రాలను కూడా కలిగివుండడం అవసరమని అమెరికా ప్రభుత్వం కెనడా ప్రభుత్వాన్ని కొంతకాలంగా వత్తిడి చేస్తున్నది.

కెనడా వ్యవహారాలలో జోక్యం చేసుకొనడం సముచితం కాదని డీఫెన్‌బేకర్ ప్రభుత్వం నాటో సర్వసేనాని జనరల్ నార్‌స్టాడ్‌కు తీవ్రమైన హెచ్చరిక చేసేటంతవరకు ఆయన అణ్వస్త్రాలను కలిగివుండే విషయమై కెనడానుంచి చాలా ఆశిస్తున్నట్టు బాహాటంగానే అనేక ప్రకటనలు చేశాడు. కెనడా రాజకీయ పక్షాలలో నార్‌స్టాడ్ ప్రకటనలు చాలా సంచలనాన్ని కలిగించాయి. ఇటీవలి కాలంలో, నార్‌స్టాడ్ డీఫెన్‌బేకర్ ప్రభుత్వాన్ని విమర్శించడంకూడా ప్రారంభించారు.

దీనికితోడు, అమెరికా రక్షణ శాఖవారు, వైట్‌హౌస్ కూడా డీఫెన్ బేకర్ నమ్మదగిన వ్యక్తి కాదని, తాను మొదట ఇచ్చిన హామీని పాటించడం లేదని నిందించడం మొదలుపెట్టాయి.

ఈ దేశానికి అణ్వస్త్రాలు వుండరాదని గతంలో వారించిన ప్రతిపక్షానికి చెందిన లిబరల్ పార్టీ నాయకుడు, లెస్టర్ పియర్సన్ ఆయనకు సంతాపాదే మరి కొంతమంది ఇతర పక్షనాయకులు కూడా, కెనడా తమ మిత్రరాజ్యాలతో చేసుకున్న ఒప్పందాలను గౌరవించే నిమిత్తం ఇప్పుడు అణ్వస్త్రాలను కలిగి వుండడం సముచితమేనని ప్రకటిస్తున్నారు.

పియర్సన్ వంటి నాయకుల వాదనలు అర్థరహితమైనవని డీఫెన్ బేకర్ భావించాడు.

అణ్వస్త్రాల పరిస్థితిలోగల వాస్తవాలకు అమెరికా తమను కోరుతున్నవాటికి సామ్యం లేదని కూడా ఆయన గుర్తించాడు.

1957 లో నాటోకూటం విధానాన్ని కొత్తగా రూపొందించినప్పుడు కెనడా ప్రతినిధి మోమోటమితో తప్ప, పూర్తి అంగీకారంతో మూతం, దానికి అభ్యంతరం చెప్పలేదని అనవలసి వుంటుంది.

ప్రతి ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించాలన్న సూత్రాన్ని పాటించనెంచి పాపం ఆ ప్రతినిధి అలా చేసి వుండవచ్చును. పోతే కూటంలోని సభ్య దేశాలయిన నార్వే, డెన్మార్కులు ఈ కొత్త విధానాన్ని అంగీకరించలేదా? అని ప్రశ్నించవచ్చు. దీనికి కారణం లేకపోలేదు. యూరప్ మధ్యభాగంలోని నాటో దళాలకు అణ్వస్త్రాలను అందజేసే సమస్య విషయంలోనే ఒప్పందాలను కొత్తగా రూపొందించడం జరిగింది. అయినప్పటికి, ఈ అణ్వస్త్రాలు లేదన తమకు లేదు కదా అనే ఉద్దేశ్యంతోనే నార్వే డెన్మార్కులు కొత్త పథకానికి ఎట్టి ఆక్షేపణలు లేకుండా సమ్మతించాయి.

యూరప్‌లోని నాటో సైన్యంలో కెనడా దళాలకు ఆయుధాలను సమకూర్చడంలో నాటోలోని సైనికవర్గాలు కూడా పూర్తిగా అమెరికా వైఖరినే సమర్థించక పోవడం గమనార్హమైన విషయం.

వాషింగ్టన్ రూపొందించే పథకాలను విధానాలను విమర్శించే ఆలవాటులేని గ్రాండయన్ పత్రిక విలేకరి కూడా అమెరికా అందజేయదలచిన అణ్వస్త్రాల విషయమై సందేహాలను వెలిబుచ్చాడు.

అణ్వస్త్రాల విషయంలో డీఫెన్‌బేకర్ ప్రభుత్వంతో వాస్తవంగానే వివాదాలు తలెత్తిన పక్షంలో అమెరికావారు, వారి మిత్రులు సహజంగా వారిలోవున్న రాజకీయపు వెత్తుగదలతో ఏదో విధంగా తమ ప్రయోజనాలను సాధించుకోగలిగేవారు

కాని, వున్నవాస్తవం అదికాదు. కెనడా ప్రభుత్వమీదకాదు వారిద్వేషం డీఫెన్ బేకర్ పట్లనేనని తేలుతున్నది. ఈ ద్వేషావాదంతోనే అణ్వస్త్రాల సమస్యను సాకుగా తీసుకుని కెనెడీ ప్రభృతులు డీఫెన్ బేకర్‌పై వ్యక్తిగతంగా దాడి ప్రారంభించి, అయన రాజకీయ రంగంనుంచి పూర్తిగా తొలగిపోవడానికి వీలుగా అట్లాంటిక్ వర్గాలలో ఆభాసుపాలు చేశారు

ఇటా, బయటా వస్తున్న విమర్శలను తీవ్రమైన దాడులను డీఫెన్‌బేకర్ ప్రతిఘటించలేకపోయాడు.

ఇనేవా నిరాయుధీకరణసభలో కెనడా అవలంబిస్తున్న పాత్ర కెనెడీ ప్రభుత్వానికి రుచించడంలేదు లండన్‌లో జరిగిన కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో డీఫెన్ బేకర్ ఇతర కామన్వెల్త్‌దేశాల ప్రధానులతో కొన్ని సమస్యలపట్ల అంగీకారాన్ని తెలియజేయడం, మాక్మిలన్, దంకన్ శాండ్స్‌లకు వెనెడీకూడా గిట్టలేదు.

ఈ సంఘటనలను ఆసరాగా తీసుకునే కెనెడీ బృందం, నాటోకూటం దేశాలవారిలోను, తుదకు బ్రిటన్‌లోకూడా డీఫెన్ బేకర్‌కు వలుకుబడిలేకుండా చేయగలిగింది.

డీఫెన్ బేకర్ పతనానికి వాషింగ్టన్ ప్రభుత్వం ఆగ్రహ మొక్కటే కారణమని భావించకూడదేమో. అణ్వస్త్రాల విషయంలో అమెరికనేల వత్తిడి ఎదుర్కొంటున్నప్పుడు కూడా ఆయన బ్రిటన్ అను గ్రహాన్ని ఆయనా చూరగొనలేదన్న విషయాన్ని గుర్తించాలి.

కామన్వెల్త్ సభ్య దేశాలలో ఒకటైన కెనడాలో, అందులోను ఒక కన్సర్వేటివ్ ప్రభుత్వం పతనమైనదన్న వార్త విన్నప్పుడు బ్రిటిష్ టోరీ వర్గాలే "శభాష్" అనడం షరీ విచిత్రం.

ఈ పరిస్థితిలో కెనడాలో జరుగనున్న వచ్చే సాధారణ ఎన్నికలలో డీఫెన్ బేకర్ గనుక తిరిగి అధికారంలోకి రాగలిగిన పక్షంలో వాషింగ్టన్, లండన్ ప్రభుత్వ వర్గాలకు ఎంత విరాళ జనకం కాగలదో ఊహించవచ్చు.

అయినప్పటికి ప్రతిపక్షానికి చెందిన లెస్టర్ పియర్సన్ స్వంత లిబరల్ లిజం, లేదా డీఫెన్ బేకర్ అణ్వస్త్ర వ్యతిరేక విధానం ఏ జయిస్తుందో చెప్పి ఎన్నికలే ఋజువు చేస్తాయి. అప్పటి వరకు మనం వేచి వుండవలసిందే.

దినవాక్యం

ఆంధ్ర విశ్వవిద్యాలయం - ప్రీ యూనివర్శిటీ కోర్సు

స్వాతంత్ర్యం వచ్చినతర్వాత భారతదేశం అనేక రంగాలలో బహుముఖ పురోభివృద్ధిని సాధిస్తున్నది. ద్రష్టలైనవారి దివ్యరామ కృషి ఫలంగా విద్యారంగంలో కూడా ఎన్నో మార్పులు వచ్చాయి. అక్షరరంగంలో వచ్చినన్ని మార్పులు మిగిలిన రంగాలలో రాలేదేమో! అదినుంచి అంత్య ఫలితాలనుగురించి ఆలోచించకుండా విద్యారంగంలో సంస్కరణలు చేయడం అలవాటయింది. అదే యీనాడు కూడా ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రీయూనివర్శిటీ విద్యాబోధనంలో తలపెడుతూన్న మార్పులలో ప్రతిబింబిస్తున్నది. లక్ష్యంపట్ల వున్న చూపు ఫలితాలపట్ల ప్రసరించడం లేదు.

ప్రీ యూనివర్శిటీ విద్యార్థులు మూడు పార్టులు చదవవలసివున్నది. మొదటి పార్టు ఆంగ్లభాష, రెండవపార్టు మాతృభాష, మూడవ పార్టు ఐచ్ఛికంగా స్వీకరించినట్టిది. మూడవ పార్టులో రెండు సైన్సు సబ్జెక్టులు, ఒక ఆర్టు సబ్జెక్టుగాని, రెండు ఆర్టు సబ్జెక్టులు ఒక సైన్సు సబ్జెక్టుగాని ఆవశ్య పఠనీయాలుగా వున్నాయి.

పటిష్టమైన విద్యావిధాన సూత్రాలు ఆధారంగా, అటు ఆర్టు సబ్జెక్టులలోగాని యిటు సైన్సు సబ్జెక్టులలోగాని ఏ ఒక్క దానినో ఎక్కువగా పూజించి, మిగిలిన వానిని తృణీకరించకుండా వుండేందుకు ఈ విద్యా ప్రణాళిక సంసిద్ధమయింది. సైన్సు సబ్జెక్టులలో ఆర్టు సబ్జెక్టు, ఆర్టు సబ్జెక్టులలో సైన్సు సబ్జెక్టులు మిళితమై వుండడం చేత తుల్య ప్రాధాన్యంగల సమగ్రస్వరూపం ఏర్పడుతుంది. ఈ పద్ధతి పట్టణాల తరగతులలో వుండు జనరల్ ఎడ్యుకేషన్‌కు నాందీ ప్రాయంగా అలంకృతమయింది అంతేగాక నేటి ప్రీ యూనివర్శిటీ విద్యా ప్రణాళిక ఉన్నత పాఠశాలలోని హైయ్యర్ సెకండరీ కోర్సుతో తుల్యరూపం కలిగి వున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిపాలకులు నేటి ప్రీ యూనివర్శిటీ కోర్సులోని మూడవ పార్టులో సంస్కరణలు ప్రవేశపెట్ట బోతున్నట్టు ఆలిఖిత పత్రాల ద్వారా తెలుస్తున్నది ఈ నూతన సంస్కరణల ప్రకారం 1963వ సంవత్సరం జూన్ నుంచి ప్రీ యూనివర్శిటీ మూడవపార్టులో కేవలం సైన్సు సబ్జెక్టులో లేక కేవలం ఆర్టు సబ్జెక్టులో వుంటాయని తెలుస్తున్నది. ఆంధ్ర ప్రదేశ్ నందలి మూడు విశ్వవిద్యాలయాల ప్రతినిధులు చేసిన సిఫారసుల మూలంగా ఈ నూతన ప్రణాళిక రూపొంది వుండవచ్చు. దీని వల్ల రెండు విషమ పరిణామాలు కలుగుతున్నాయి. ఆర్టు చదువు వారికి సైన్సు సబ్జెక్టుతోగాని, సైన్సు సబ్జెక్టు చదువు వారికి ఆర్టుతోగాని ఏ మాత్రమూ పరిచయం వుండదు. తత్ఫలితంగా విద్యార్థి తన సబ్జెక్టే పరబ్రహ్మ స్వరూపమని భావించుతాడు. అలా భావించే పరిస్థితి ఏర్పడడం సార్వజనీయక విద్యావిధానానికే (Liberal Education) గొడ్డలిపెట్టు. అంతేగాక ఈ నూతన ప్రణాళిక, ఉన్నత పాఠశాలలోని హైయ్యర్ సెకండరీ కోర్సు ఎద మొగం పెడ మొగంగా అయిపోతాయి. వీటికి పొత్తూ, పొందికా వుండవు.

ఈ నూతన ప్రణాళిక మూలంగా అనుబంధక కళాశాలలలోని అర్థశాస్త్ర శాస్త్ర చరిత్రోపన్యాసకు లెందరో ఉద్యోగములు కోల్పోతారు. ఇప్పటి విద్యావద్ధతి ప్రకారం పాఠ్యగ్రంథములు విద్యార్థికి తలకెక్కించిన బడువైనవని, తత్ఫలితంగా ఉన్నత సాంకేతిక విద్యా ప్రమాణాలను అందుకోలేక పోతున్నాడని వారించిన వారింతకుముందు శాస్త్ర విద్యాప్రమాణాలను పెంపొందించడానికి ఉపన్యాసకుల ఉద్యోగాలను ఊడగొట్టి నక్కరలేదు. పూర్తిగా ఒక సబ్జెక్టును రద్దుచేయ నక్కరలేదు. లిబరల్ విద్యావిధానాన్ని భగ్నపరుచ నవసరంలేదు. సైన్సు సబ్జెక్టుల కెక్కువ మార్కులు కేటాయించినచో, ఉదాహరణకు గణిత, భౌతిక, రసాయన, జీవశాస్త్రాలకు ఏ యిబ్బందీ వుండదు. ఈ నూతన ప్రణాళికాక్రమము భవిష్యత్తులో సంభవించు హెచ్చరికామూలను ఈనాంటి నట్టగనపడదు. ఇప్పటికే ఆర్టు సబ్జెక్టుల కొసపూపరితో వ్రేలాడుతున్నాయి ఈ నూతన ప్రణాళిక ప్రకారం అవి శాశ్వతంగా కన్ను మూస్తాయి.

ఈనాడు ప్రతివిద్యార్థి సైన్సు సబ్జెక్టుల కోసం ఎగబ్రాకుతున్నాడు. కళాశాలలన్నీ సైన్సు కళాశాలలుగా మారిపోతున్నాయి. ఈ నూతన ప్రణాళికగాని

"మార్కెట్ ధరకు బంగారం కొనడం సాధ్యపడదు"

అది అక్రమ వ్యాపారానికి దోహదం చేయడమేనని శ్రీ మురార్జీ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5—

ప్రజలవద్ద వున్న బంగారాన్ని మార్కెట్ ధరకు కొనాలనే సూచనలను ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి తోసిపుచ్చినట్టు తెలుస్తున్నది. అటువంటి చర్య అక్రమ వ్యాపారానికి దోహదం చేస్తుందని, ప్రభుత్వ బంగారం విధానాన్నే దెబ్బ చేస్తుందని ఆయన స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

శ్రీ మురార్జీ దేశాయి నిన్న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రభుత్వ బంగారం విధానాన్ని సమర్థించారు.

ప్రజలకు బంగారం ఎడగల ఆసక్తి, దేశంలోని అధిక ధరలు అక్రమ వ్యాపారానికి దోహదం చేస్తున్నాయని శ్రీ మురార్జీ చెప్పినట్టు తెలుస్తున్నది. దీనివల్ల సాలీనా 30 లేక 40 కోట్ల రూపాయల విలువగల విదేశమారక ద్రవ్యం నష్టపడుతున్నది.

ప్రభుత్వ బంగారం విధానం, అధిక నిరుద్యోగానికి దారితీస్తుందనే వాదాలను శ్రీ మురార్జీ ఖండించినట్టు తెలుస్తున్నది. 1951 జనాభా లెక్కల ద్వారా దేశంలో వివిధ వర్గాలకు చెందిన స్వర్ణకారులు 3.62 లక్షల మంది ఉన్నారని, ప్రస్తుత లెక్కలు ఇంకా లభ్యం కానప్పటికి వారు నాలుగు లక్షల మందికి మించరని శ్రీ మురార్జీ చెప్పారు.

స్వర్ణకారుల పిల్లలకు అంబర్ చరఖాలో శిక్షణ యిప్పిస్తామని చెప్పారు. అహమ్మదాబాద్‌లో ఒక కుటుంబం నూలువడికి నెలకు మూడువందల రూపాయలు సంపాదించిన దృష్టాంతాన్ని శ్రీ మురార్జీ ఉదహరించగా, సీనియర్ సభ్యుడు శ్రీ ఎ. పి. జైన్ ఆ ఉదాహరణను ఖండించి, అంబర్ చరఖా వల్ల రోజుకు ఎనిమిది ఆణాలకంటె మించి సంపాదించడం సాధ్యపడని విషయమని చెప్పారు.

14 క్యారెట్ల పన్నెతో ఆభరణాలు తయారు చేయడం సాధ్యమేనని శ్రీ మురార్జీ పునరుద్ఘాటించారు.

నిరుద్యోగులైన స్వర్ణకారుల జీవనానికి ప్రత్యామ్నాయ మార్గాలు చేయాలనే సూచనలను శ్రీ మురార్జీ త్రోసి పుచ్చారు. దేశంలో ఇంత నిరుద్యోగులకు చేకూర్చని ఈ సదుపాయం స్వర్ణకారులకుకూడా, ప్రభుత్వం చేకూర్చలేదని ఆయన స్పష్టపరిచారు.

ప్రభుత్వ బంగారు విధానాన్ని శ్రీ మహావీరత్యాగి సమర్థనగా వివరించారు.

ప్రభుత్వ విధానాన్ని సమర్థించిన సభ్యులు ప్రజలకు బంగారం పైగల వ్యామోహానికి స్వస్తి చెప్పవలసిన అవసరం ఎంతైనా వుందని అంగీకరించారు.

దక్షిణాది సభ్యులు పెక్కుమంది ప్రభుత్వ విధానాన్ని సమర్థించినట్టు తెలుస్తున్నది. శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (ఆంధ్ర) దేశంలోని మహిళలంతా ఈ విధానాన్ని బలపరుస్తారని చెప్పారు. బంగారం బాండ్ల పథకంలో తీసుకొన్న బంగారాన్ని తిరిగి బంగారంలోనే చెల్లించాలని ఆమె వాదించినట్టు తెలుస్తున్నది.

నిర్బంధ పొదుపు పథకం వ్యవసాయ దారులను యిబ్బందులకు గురిచేస్తుందని శ్రీ త్యాగి తదితర సభ్యులు చెప్పినట్టు తెలుస్తున్నది. భూమి శిస్తులో 50 శాతం నిర్బంధ పొదుపు పథకంలో చెల్లించడం వ్యవసాయ దారులకు దుర్లభమని చెప్పినట్టు తెలుస్తున్నది.

శ్రీ మురార్జీ ప్రశ్నలకు సమాధానమిస్తూ, బంగారం విధానాన్ని అమలుచేయడంలో, జరిగి, దానికి సంబంధించిన ఇతర పరిక్రమల విషయంలో జాగ్రత్త వహిస్తామని హామీ యిచ్చినట్టు తెలుస్తున్నది.

శ్రీ జి. బి. కోటక్

బంగారం కంట్రోల్ బోర్డు ఛైర్మన్‌గా నియమించడంపై రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 5 — బంగారం కంట్రోల్ బోర్డు అధ్యక్షులు శ్రీ జి. బి. కోటక్, కోటక్ కంపెనీ డైరెక్టర్లలో ఒకరని, అయితే విదేశ మారకం నిబంధనలను ఉల్లంఘించిన కేసులో ఆయనకు సంబంధం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

1958 లో విదేశీ మారకం నిబంధనలను అమలు పరచే డైరెక్టర్ చేసిన దర్యాప్తులో ఈ కంపెనీలోని పదిమంది డైరెక్టర్సులోను ముగ్గురు డైరెక్టర్లు ఈ నిబంధనలను ఉల్లంఘించినట్టు ఋజువైనదని, వీరి ముగ్గురుకి జరిమానాలు విధించారని శ్రీ దయాభాయ్ కింది విధంగా పటేల్ అడిగిన ప్రశ్నకు డిప్యూటి మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ తెలియజేశారు.

కోటక్ కంపెనీపై జరిమానా విధించలేదని, అయితే ఈ కంపెనీ తాలూకు విదేశీ అకౌంటును మూసివేయాలని, ఆ అకౌంటులోని 85 పౌనుల స్టెర్లింగులను ఇండియాకు తరలించాలని ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు.

సౌరాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ కోటక్ జపాన్ సందర్శించినప్పుడు అక్కడ వ్యక్తిగతమైన ఒప్పందం చేసుకొన్నారని, దీని కారణంగా తదుపరి ఆయన రాజీనామా చేశారనే ఉదంతం విషయం ప్రభుత్వానికి తెలుసునా అని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు.

దీనికి శ్రీ దేశాయ్ జవాబు చెబుతూ ఇది అంతా సర్వ అబద్ధమని, కొందరు పనికట్టుకొని ప్రచారం చేసిన అభూత కల్పన అని అన్నారు.

శ్రీయుతులు ఎ. డి. మణి, భూపేష్‌గుప్తా, తారిఖ్‌లు అడిగిన అనుబంధ ప్రశ్నలకు శ్రీ మురార్జీదేశాయ్ సమాధానం చెబుతూ శ్రీ కోటక్ పై వచ్చిన ఈ ఆరోపణలేవీ నిజం కాదని, శ్రీ కోటక్‌ను బంగారం కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా నియమించే సమయంలో వీటి నన్నింటిని పరిశీలించడం జరిగిందని, దీనికోసం ఆయన పదిగంటలుపడి ఏమీ లేదని. పైగా దీనిని అంగీకరించనవలసిందిగా తాము కోరామని, ఆయన తమ పదవి చాల సమర్థతతో నిర్వహిస్తున్నారని చెప్పారు.

కోటక్ కంపెనీపై పెట్టిన కేసును ఆయన ప్రస్తావించి, నేరస్తులని ఋజువైన వారిపై పెద్ద మొత్తం జరిమానా విధించడం జరిగిందని, ఈ సందర్భంలో కూడా శ్రీ కోటక్ ప్రభుత్వానికి సహాయం అందజేశారని అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్త తిరిగి ప్రశ్నిస్తూ ప్రస్తుతం శ్రీ కోటక్ నిర్వహిస్తున్న పదవిని గురించి చర్చిస్తున్నామని, విదేశీ మారకం నిబంధనలను ఉల్లంఘించిన ఒక కంపెనీతో ఈయనకు అతి సన్నిహిత సంబంధం వున్నదని, ఆయన సోదరులలో కనీసం ఇద్దరికి విదేశాలలో అకౌంట్లు వున్నాయని అన్నారు.

శ్రీ మురార్జీ దేశాయ్ జవాబు చెబుతూ ఆయన కంపెనీపై జరిమానా విధించలేదని, ఆ కంపెనీలో పదిమంది డైరెక్టర్లలో ముగ్గురు పైనే జరిమానా విధించడం జరిగిందని, శ్రీ కోటక్‌పై వీటిని ఆపాదించడం సబబు కాదని అన్నారు.

ఇండియాలో ఆహారధాన్యాల కొరత

లార్డ్స్ సభలో వింతసూచన

లండన్, మార్చి 5— విరుపయోగమైన అనేక పశువులను తరుపడానికి ఇండియాలోని మూఢవిశ్వాసాలు అనుమతిస్తే, ఆ దేశపు ఆహారసమస్య చాలవరకు పరిష్కారం కాగలదని బ్రిటిష్ ప్రభువుల సభలో ప్రసంగిస్తూ లార్డు లిటన్ సూచించారు.

లార్డు లిటన్ త్వరలో ఇండియా ప్రభుత్వ ఆహ్వానంపై మన దేశంలో పర్యటించనున్నారు.

మతవిశ్వాసాల దృష్ట్యా అనేక పశువులను తరుపడానికి ప్రస్తుతం వీలు లేదని ఆయన చెప్పారు.

ఇండియాలో పంటదెబ్బకు కొరతగా వున్నందువల్ల ఎంతో ఉపయోగమైన ఎరువును ఇందుకు వినియోగిస్తున్నారని కూడ ఆయన వివరించారు.

వివాహము మున్నగువాటికి భారతీయులు రుణాలు చేస్తారని ఆయన అంటూ, వారి జీవిత విధానాలు ప్రత్యేకమైనవని, వాటిని మెరుగు పర్చడం ఇతరుల వల్ల సాధ్యపడదని, తమంత తామే మెరుగుపర్చుకోవాలని చెప్పారు.

ఇండియా గమక దేనినైనా ఉత్పత్తి చేసినట్టయితే బ్రిటన్ కొనుగోలుచేస్తుందా అని ఒకరు ప్రశ్నించగా, లార్డు హాలీ బోక్యం కల్గించుకొని లాంకైర్‌లోని అనేక మిల్లుల మూసివేతకు ఇండియా కారణమని అన్నారు.

ఇండియా పట్ల తూర్పు యూరప్ దేశాల సుహృద్భావం

విదేశాలలో పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే ఆర్. కె. నెహ్రూ ప్రకటన

వివిధ రాజ్యాధినేతలతో ప్రయోజనకరమైన సంభాషణలు జరిపినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 5 —

మధ్య ఆసియా, తూర్పు యూరోపియన్ దేశాలలో తన పర్యటన ప్రయోజనకారిగా వున్నదని, అన్ని దేశాలలో తనకు స్నేహపూర్వకమైన స్వాగతం లభించిందని భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నిన్న ఇక్కడ చెప్పారు.

మధ్య ఆసియా, తూర్పు యూరోపియన్ రాజ్యాలలో 16 రోజుల పర్యటనలో ఆయన కయిరో, బీరూట్, వార్సా, ప్రాగ్, బెల్‌గ్రేడ్, బుడాపెస్టు, మాస్కో నగరాలను సందర్శించారు.

పాలం విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ప్రధాని కృశ్చెవ్ ఎప్పుడైనా ఇండియా సందర్శించ వచ్చునని అధ్యక్షత భావిలో ఆయన ఇండియా పర్యటనకు నిర్దుష్టమైన ప్రతిపాదన ఏదీ లేదని ఆయన అన్నారు.

తన పర్యటనలో అన్ని రాజ్యాల అధినేతలతోను, సీనియర్ మంత్రులతోను ఫలప్రదమైన సంభాషణలు జరిపానని ఆయన అన్నారు.

మీరు జరిపిన సంభాషణలలో భారత-చైనా సరిహద్దు వివాదాన్ని గురించికూడా చర్చించారా? అని ప్రశ్నించగా, తాను మొత్తం ప్రపంచ పరిస్థితిని గురించి చర్చించానని, అందులో భారత - చైనా సరిహద్దు వివాదం ప్రధానమైనదని శ్రీ నెహ్రూ సమాధాన మిచ్చారు.

తాను సంభాషణలు జరిపిన అన్ని దేశాలలోను ఇండియా పైరిపట్ల మొత్తంమీద సదభిప్రాయం కలదని ఆయన వివరించారు.

సోవియెట్ యూనియన్‌లో వుండగా రష్యా ఆర్థిక సహకారాన్ని గురించి సంభాషణలు జరిపారా అని ప్రశ్నించగా గతంలో రష్యా పర్యటించినప్పుడే ఈ సమస్యపై చర్చలు ప్రారంభించడం జరిగిందని ఆయన సమాధానమిచ్చారు.

ఆర్థిక, సాంస్కృతిక, తదితర రంగాలలో ఆర్థిక సహకారం విషయమై ఇండియా చేసిన సూచనలను సోవియెట్ యూనియన్ పరిశీలిస్తున్నదని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

కొలంబో రాజ్యాల రెండవ సమావేశం జరిగే సూచన లేదైనా వున్నదా అని ప్రశ్నించగా ఆ విషయమై తాను ఎట్టి ప్రతిపాదనలను వినలేదని శ్రీ ఆర్. కె. నెహ్రూ చెప్పారు.

శ్రీ అవెరిల్ హారిమన్

వాషింగ్టన్, మార్చి 5— అమెరికా దూరప్రాచ్యవ్యవహారాల సహాయ మంత్రి శ్రీ అవెరిల్ హారిమన్‌ను రాజకీయ వ్యవహారాల ఉపమంత్రిగా నియమించగలరని నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

శ్రీ హారిమన్ బ్రిటన్, రష్యాలలో అమెరికా రాయబారిగా కూడా గతంలో పనిచేశారు.

ప్రస్తుతం అమెరికా రాజకీయ వ్యవహారాల ఉపమంత్రిగా వున్న శ్రీ ఆర్థి మెమీని విదేశాలలో ముఖ్యమైన రాయబారి పదవిలో నియమించగలరని తెలుస్తున్నది.

గాల్‌బ్రెత్ రాజీనామా వార్త

ధృవీకరించడానికి వైట్‌హౌస్ ప్రతినిధి నిరాకరణ

వాషింగ్టన్, మార్చి 5— తన పదవికి రాజీనామా చేయాలని కోరుతున్నట్లు అమెరికా రాయబారి శ్రీ కెనెత్ గాల్‌బ్రెత్ ప్రకటించినట్లు వచ్చిన వార్తపై, ఆయన ఇండియానుంచి అమెరికాకు తిరిగి వస్తారన్న వార్తను ధృవీకరించడానికి వైట్‌హౌస్ ప్రతినిధి నిన్న తిరస్కరించారు.

హార్వర్డ్ యూనివర్శిటిలో ప్రొఫెసర్‌గా తిరిగి చేరడానికై తాను అమెరికా వెళ్లిపోవాలని కోరుతున్నట్లు శ్రీ గాల్‌బ్రెత్ ప్రకటించారు.

డిగోల్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి తగిన బలం కలదట

-ఫ్రాన్సు మాజీప్రధాని ప్రకటన

లండన్, మార్చి 5—

ప్రెసిడెంట్ డిగోల్‌ను పదవీ భ్రష్టున్ని చేయడానికి తగిన బలాన్ని సమీకరించగలనని మాజీ ఫ్రెంచి ప్రధాని, డిగోల్ వ్యతిరేక పక్షం నాయకుడు అయిన జార్జి బిదా నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఈ ఇంటర్వ్యూను కొద్దివారాల క్రితం వచ్చిన బి. బి. సి. ప్రతినిధి ఒకరు చెప్పారు.

బిదా ప్రస్తుతం ఎక్కడ వున్న దీ తమకు తెలియదని ఆ ప్రతినిధి వెల్లడించారు

"డిగోల్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి తగిన బలం వున్నదని మీరు భావిస్తున్నారా?" అని ప్రశ్నించగా ఈ క్రింది సమాధాన మిచ్చారు:

"తప్పకుండా. ప్రెసిడెంట్ డిగోల్ ఆయన అనుచరులు చేస్తున్న పొరపాట్లపై మా రాజకీయ ఎత్తుగడలు ఆధారపడి వున్నవి."

ప్రశ్న: ఫ్రాన్సులో మీరు అనుయాయులను సమీకరించ గలమని ఎలా భావిస్తున్నారు?

జవాబు: ఫ్రాన్సులో నియంతృత్వ పరిపాలనలోనే ఆ మార్గాలన్నీవున్నవి. ఫ్రాన్సు స్వేచ్ఛను వాంఛిస్తున్నవారి తరపున 20 సంవత్సరాల క్రితమే అజ్ఞాతంగా అనేక గ్రంథాలు ప్రచురించాను.

ప్రశ్న: జాతీయ ప్రతిఘటన ఉద్యమం డిగోల్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి దౌర్జన్య పద్ధతులను అవలంబిస్తుందా!

జవాబు: లిషే ప్రభుత్వ కాలంలో మూడు సంవత్సరాలపాటు నేను దౌర్జన్యవాదిగా పరిగణింపబడ్డాను. అయితే దౌర్జన్య పద్ధతులు ఈనాటి పరిస్థితికంటె క్లిష్టమైనవని నేను చెప్పగలను.

"దౌర్జన్యకాండ జరుగుతున్న ఫ్రెంచి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పోలీసుల కల్పితాలు మాత్రమే. ప్రభుత్వం తమను మోసగిస్తున్నదని ఫ్రెంచి ప్రజలు చెప్పగలరని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను."

జాతీయ ప్రతిఘటనోద్యమం న్యాయస్థానం గత అక్టోబర్‌లో ప్రెసిడెంట్ డిగోల్ ను దేశద్రోహిగా పరిగణించి అతనికి మరణశిక్ష విధించిన విషయాని ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి బిదా దృష్టికి తీసుకొనిరాగా "అది ఫ్రెంచి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం. అది మరొక పెద్ద అబద్ధ"మని బిదా సమాధాన మిచ్చారు.

దేశద్రోహ కార్యకలాపాలలో పాల్గొంటున్న కొంతమంది పేర్ల జాబితాను ఫ్రెంచి ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వానికి అందజేసిందని, దాంలో బిదా పేరుకూడా కలదని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

ఆ జాబితాలో పేర్కొన్న వ్యక్తులపై ఏవిధమైన చర్య తీసుకొనాలో ఫ్రెంచి ప్రభుత్వం తమకు సూచించలేదని ఆయన అన్నారు.

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌వారు బిదా ఇంటర్వ్యూను ప్రసారం చేయడానికి కొద్ది గంటలముందు బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి పైవిధంగా చెప్పారు.

బిదాతో ఇంటర్వ్యూ లండన్‌లో జరిగిందని బి. బి. సి ప్రతినిధి చెప్పారు. ఇది నాలుగు. అయిదు వారాల క్రితం జరిగిందని అభిజ్ఞవర్గాల వారు వెల్లడించారు.

హోంశాఖలో పలసల కంట్రోల్ అధికారి మాట్లాడుతూ బిదా బ్రిటన్ సందర్శించినట్టు రికార్డు కాలేదని అన్నారు.

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ

సోవియెట్ పార్టీయే చర్యలు తీసుకోవాలని "పీపుల్స్ డెయిలీ" వాదన

పెకింగ్, మార్చి 5—చైనా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత పత్రిక "రెడ్ ఫ్లాగ్" 1,70,000 పదాలుగల వ్యాసాన్ని ప్రచురించినది ఈ వ్యాసంలో వారి సిద్ధాంతాలను, విధానాలను వ్యతిరేకిస్తున్నవారిని తీవ్రంగా దుయ్యబట్టింది.

పార్టీ పత్రిక "పీపుల్స్ డెయిలీ" వ్యాసంలోని చివరి వ్యాసాన్ని కూడా ప్రకటించినది.

ఈ తుది వ్యాసంలో కమ్యూనిస్టుల మధ్య విభేదాలను తొలగించడానికి తగు సర్యలను సోవియెట్ రష్యా తీసుకోవాలని ప్రకటించింది. ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ విషయంలో కూడా చైనా తన షరతులను వెల్లడి చేసినది.

ఐక్యత అనే పేరుతో చేసే విజ్ఞప్తులు, విభేదాలను మరింతగా రెచ్చగొట్టడానికి మునుగుగా మాత్రమే వినియోగించుకుంటున్నారని కూడా ఆ వ్యాసంలో పేర్కొన్నది.

ఈ వాదోపవాదులను అంతం చేయాలని అంటూ ఇతరులను నిందించడానికి పూనుకొంటున్నారని, అయితే ఇతరులు చెప్పే వాదనలను నిషేధించడానికి నిరాకరిస్తున్నారని కూడా ఆ పత్రిక తమ వ్యతిరేకులను నిందించినది.

ఇంతవరకు ఈ వివాదంలో వెలువడిన వ్యాసాలలోకల్లా ఇది చాలా సుదీర్ఘమైనది. ఈ వ్యాసంలో చాలా తీవ్ర పదజాలాన్ని కూడా వినియోగించారు.

అయితే సోవియెట్ నాయకత్వం పేరు గాని, కృశ్చెవ్ పేరుగాని ఎత్తలేదు. వారి అభిప్రాయాలను మాత్రం తీవ్రంగా విమర్శించారు.

చైనా వాదనలను వారి దేశాల ప్రజలకు అందుబాటు కాకుండా ఫీతితో అంకెలు విధిస్తున్నారని, చైనా రేడియో ప్రసారాలు వినిపించకుండా అత్యంత శక్తివంత మయిన ట్రాన్స్‌మీటర్‌ను ఉపయోగిస్తున్నారని కూడా ఆ వ్యాసంలో పేర్కొన్నారు.

చైనా వాదనలను ప్రచురించాలని, వాదులేవనెత్తిన సమస్యలకు జవాబు చెప్పాలని కూడా ఆ వ్యాసంలో సవాలు చేశారు.

కమ్యూనిస్టుల సిద్ధాంతం, వ్యూహం, ఎత్తుగడలపై ఈ వ్యాసంలో వివరంగా చర్చించారు.

స్త్రీహత్యా నేరానికి మరొకస్త్రీకి జీవిత ఖైదు

న్యూఢిల్లీ, మార్చి 5 — శ్రీమతి ఇలా సద్ హత్యానేరంలో ముద్దాయి అయిన 22 సంవత్సరాల వయస్సుగల కృష్ణ సబ్ దేవకు ఢిల్లి సెషన్స్ జడ్జి శ్రీ పి. ఆర్. షహనాయి జీవిత ఖైదును విధించారు.

గత సెప్టెంబర్‌లో రేడియో ఆర్టిస్ట్ శ్రీమతి ఇలాసదను హత్యచేసిందనే ఆరోపణపై ఈమెను అరెస్టుచేశారు.

"ఇండియా, నేపాల్ ల స్పర్థలు పరిష్కారాతీతమైనవి కావు"

త్వరలో శాశ్వతానుబంధం నెలకొనగలదని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి విశ్వాసం

ఖట్మండూ, మార్చి 5—

ఇండియా, నేపాల్ దేశాల మధ్య ఇటీవల ఏర్పడిన అపోహలు త్వరలోనే తొలగిపోగలవని విశ్వసిస్తున్నట్టు ఇండియా హోమ్ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ చెప్పారు.

ఇటీవల ఈ రెండు దేశాలమధ్య ఏర్పడిన "దురదృష్టకరమైన అపోహ"ను తొలగించడం కష్టతరం కాదని కూడా ఆయన వ్యక్తపరిచారు.

ఇండో-నేపాల్ మైత్రి సంఘం, తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన ఒక సన్మాన సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ అపోహ తొలగిపోయిన పిదప ఈ రెండు దేశాల మధ్యగల సంబంధంలో విప్లవాత్మకమైన మార్పులు రాగలవని కూడా అన్నారు.

ఈ సన్మాన సభకు డాక్టర్ తులసిగిరి శ్రీ విశ్వబంధు తాపా, విదేశ దౌత్య ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

నేపాల్ మంత్రివర్గ ఉపాధ్యక్షులు డాక్టరు తులసిగిరి నిన్న ఇక్కడ మాట్లాడుతూ, ఇండియా, నేపాల్ దేశాలమధ్య శాశ్వత సత్సంబంధాలను నెలకొల్పడానికి చిత్తశుద్ధితో ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ ప్రయత్నాలవల్ల ఒక ప్రాతిపదిక ఏర్పడినదని అన్నారు.

ఇండియా హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రితో ఆయన చర్చలు జరిపారు.

ఈ చర్చలలో రెండు దేశాల మధ్య ఉత్పన్నమయిన సమస్యలను పరిష్కరించి, అపోహలకు దారితీసే పోకడలను తొలగించు విషయం ప్రధాన పాత్ర వహించినదని తెలుస్తున్నది.

నేపాల్‌కు ఇండియా ఆర్థిక సహాయం మరింతగా విస్తరింపచేయు సమస్యనుకూడా చర్చించారని ఆయన చెప్పారు.

ప్రతి నేపాల్ దేశీయుడు భారతదేశ మిత్రుడనికూడా ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ఇండో-నేపాల్ వాణిజ్య ఒప్పందం ప్రకారం నేపాల్‌కు ఇండియా ఎగుమతిచేసిన "కొన్ని సరకులు" ఇండియా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇతరదేశాలకు దొంగరవాణా అవుతున్నాయనే అనుమానంలేదు డాక్టరు తులసిగిరి ప్రస్తావించి, ఈలాంటి వాటిని అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలను నేపాల్ ప్రభుత్వం గైకొనగలదని ఇండియా హోమ్ మంత్రికి హామీనిచ్చినట్టు చెప్పారు.

ఇంతవరకు ఈ దొంగరవాణాను అరికట్టడానికి తీసుకొన్న చర్యలు సమర్థవంతమయినవి కాని పక్షంలో, ఇండియా, నేపాల్ దేశాలు ఉమ్మడిగా ఈ దొంగ రవాణాను అరికట్టడానికి తీసుకోదగు చర్యలను గురించి చర్చించ గలరని కూడా అధికార పూర్వకంగా తెలియ వచ్చింది.

నేపాల్ ఇంగ్లీషు దినపత్రిక "మదర్ లాండ్" ఇండియా హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి ఇచ్చిన అఖండ స్వాగతాన్ని ప్రస్తావించి, ఈ స్వాగతం విదేశ ప్రముఖులకు సంప్రదాయ సిద్ధంగా యిచ్చే స్వాగత లాంఛనాల కంటే మరింత అధికంగా వున్నదని విమర్శించినది.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి యిచ్చిన స్వాగతాన్ని విమర్శించిన పత్రిక ఇదొక్కటే.

శ్రీమతి లక్ష్మీమీనన్ మనిలా రాక

మనిలా, మార్చి 5—ఐక్యరాజ్యసమితికి చెందిన ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంఘం మంత్రివర్గ స్థాయి సమావేశంలో పాల్గొనడానికై భారత విదేశాంగశాఖ స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంఘంలో కొమింటాంగ్ చైనాకు సభ్యత్వం లేకుండా చేయడానికి తిరిగి రష్యా చేసే ప్రయత్నాన్ని మీరు బలపరుస్తారా అని విలేకరులు ఆమెను ప్రశ్నించగా, ఆ విషయం తనకు తెలియదని శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానం చెప్పారు

ఈ సమావేశానికి తాను ప్రత్యేకమైన ప్రతిపాదనలేవీ తీసికొని రాలేదని ఆమె వివరించారు.

భీమవరంలో సన్మానసభ

భీమవరం, మార్చి 5 — కర్ణాటక విశ్వవిద్యాలయంవారు పి. హెచ్. డి పట్టప్రదానం చేసిన సందర్భంగా డాక్టర్ సి.ఎల్ శాస్త్రిగారిని సన్మానించడానికి శ్రీ పి వి. నరసింహరాజుగారి అధ్యక్షతను సర్వమాంబా పఠనాలయంలో సభ జరిగింది. శ్రీయుతులు ఎం. వి. ప్రభాకరరావు, ఎమ్. రామరాజు, రామానుజరావుగారలు శాస్త్రిగారిని అభినందిస్తూ మాట్లాడారు. కళాశాల అధ్యక్షులు శ్రీ లక్ష్మీనారదరావుకూడా ప్రసంగించారు. శ్రీ శాస్త్రి ఉచితరీతిని సమాధానం చెప్పారు. శ్రీ టి. జగన్నాథరావు వందన సమర్పణ చేశారు.

లెఫ్టినెంట్ కర్నల్ జీన్-మేరీ బాన్లైన్‌కు మరణశిక్ష

జనరల్ డిగోల్‌ను హత్య చేయడానికి యత్నించిన లెఫ్టినెంట్ కర్నల్ జీన్-మేరీ బాన్లైన్‌కు మరణ శిక్ష విధించినట్టు పారిస్‌లో ప్రకటించారు.

ఇండియా చరిత్రలో మహత్తర విప్లవం

విద్యారంగంలో ప్రస్తుతం జరుగుతున్నట్టు అహమ్మదాబాద్ సభలో శ్రీ కబీర్ ఉద్ఘాటన

అహమదాబాద్, మార్చి 5—

చరిత్రలో అత్యంత మహత్తరమైన విప్లవం నేడు ఇండియాలో జరుగుతున్నదని, అది విద్యా విప్లవమని కేంద్ర శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నిన్న ఇక్కడ చెప్పారు.

స్థానిక కళాశాల విద్యార్థుల సమావేశంలో శ్రీ కబీర్ ప్రసంగిస్తూ, ఈ విప్లవం ప్రాముఖ్యాన్ని ఇంకా గుర్తించడం జరగ లేదని, దాని పరిణామాలను అవగాహన చేసికొనలేక పోతున్నామని అన్నారు.

దేశంలో నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని ఏనాడో గోపాలకృష్ణ గోఖలే చెప్పారని, ఆయన ఆశయం ఈ నాటికి పూర్తిగా నెరవేరినదని శ్రీ కబీర్ వివరించారు

భారత దేశంలోని మొత్తం జనాభా విద్యా విప్లవానికి లోనయ్యారని, దేశంలో ఇతోధికంగా విద్యా సౌకర్యాలు కల్పించబడినవని, ఉపకార వేతనాల సహాయంతో కూడా విద్యార్థులు విద్యను అభ్యసించడానికి అవకాశం కలిగినదని ఆయన చెప్పారు.

నేడు 6.50 కోట్ల మంది విద్యార్థులు ప్రాథమికదశ నుంచి ఉన్నత దశవరకు విద్యాభ్యాసం చేస్తున్నారని, ఇండియాలోని విద్యావిప్లవం విజయానికి ఇది సోదాహరణ అని ఆయన అన్నారు.

సమైక్యాని కి, జీవన విధానాల పరిరక్షణకు మనం చెల్లించవలసిన మూల్యం నిత్యజాగరూకత అని విద్యార్థులు గుర్తుంచుకొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌లో కోటి రూపాయల మేరకు కొత్తపన్నులు

జమ్మూ, మార్చి 5-నిన్న జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీకి ఆర్థిక మంత్రి శ్రీ జి. ఎల్. దోగ్రా సమర్పించిన 1963-64 సంవత్సరం బడ్జెట్టులో కోటి రూపాయలు ఆదాయం మేరకు కొత్త పన్నులు విధించబడ్డాయి.

రాష్ట్ర రెవిన్యూ ఆదాయం 3,421.62 లక్షల రూపాయలు, వ్యయం 3 698.84 లక్షల రూపాయలు వుండగలదని, మొత్తం మీద 277.22 లక్షల రూపాయలు లోటు రాగలదని అంచనా వేయబడింది.

బ్రిటన్‌కు సొంత అణ్వస్త్ర దళం

కామన్స్ సభలో ధర్నీక్రాఫ్ట్ వివరణ

లండన్, మార్చి 5—సొంత అణ్వస్త్ర దళాన్ని ఏర్పాటు చేసుకొనాలని బ్రిటిష్ ప్రభుత్వం వాంఛిస్తున్నదని రక్షణ మంత్రి ధర్నీక్రాఫ్ట్ నిన్న కామన్స్ సభలో చెప్పారు.

తాము ప్రత్యేక అణ్వస్త్ర దళాన్ని ఏర్పాటు చేసుకొనడం మాత్రమేగాక, దాన్ని మిత్ర రాజ్యాలకు కూడా అందజేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని అయన అన్నారు.

నాటో అణ్వస్త్ర దళంలో తమకు విశ్వాసం వున్నదని, నాటో అణ్వస్త్ర దళం కంట్రోల్ దానిపై ఆధిపత్య సమస్యలు క్లిష్టమైనవని ఆయన అన్నారు.

నాటోకు అణ్వస్త్ర దళం ఏర్పాటుకు అమెరికాతో కలసి బ్రిటన్ శాయశక్తులా కృషి చేస్తుందని ధర్నీక్రాఫ్ట్ పేర్కొన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్య

ఒప్పందానికి కృషి కొనసాగగలదని శ్రీ గాడ్ఫర్ ఆశాభావం

జెనీవా, మార్చి 5— నిరాయుధీకరణ మహాసభలో బ్రిటిష్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ జోసఫ్ గాడ్ఫర్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, తూర్పు - పశ్చిమ దేశాల మధ్య అణ్వస్త్రాల విషయంలో సమాన పరిజ్ఞానం వున్నందువల్ల అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం కుదుర్చుకొనవలసి వున్నదని అన్నారు.

ప్రస్తుతం చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినప్పటికి ఉభయ పక్షాల శ్రేయస్సు దృష్ట్యా ఒప్పందం కుదుర్చుకొనడాని కృషి కొనసాగింప బడగలదని తాను విశ్వసిస్తున్నట్టు ఆయన బ్రిటిష్ విల

కిన్నెరసాని ప్రాజెక్టు నిర్మాణం కొనసాగింపు

ప్రభుత్వం సంకల్పించినట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 4—

కొత్తగూడెంవద్ద కిన్నెరసాని ప్రాజెక్టు నిర్మాణం పనిని కొనసాగించాలని ప్రభుత్వం సంకల్పించినట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

ఆ ప్రాంతంలో నెలకొల్పే పరిశ్రమలకు, నీటిని సరఫరాచేసే పథకంగా దీనిని నిర్మించ నున్నట్టు ఆయన వివరించారు.

ఇరిగేషన్ కార్యకలాపాలకు నీటిని సరఫరా చేసే విషయం తర్వాత పరిశీలనకు వాగలదన్నారు.

ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ పరిశ్రమలకు కావలసిన నీటి అవసరాలను తీర్చిన తర్వాత ఈ ప్రాజెక్టు వల్ల సుమారు పది వేల ఎకరాల భూమికి ఇరిగేషన్ సౌకర్యం కలిగించవచ్చునని అంచనా వేయబడిన దన్నారు.

మొదటి దశలో ఈ ప్రాజెక్టుపై సుమారు రెండుకోట్ల రూపాయలు ఖర్చు కాగలవని ఆయన తెలియజేశారు. తుది దశలో మూడు కోట్లు వ్యయ పరచబడగలవన్నారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబు ఇస్తూ కేవలం ఒక్క ఎరువుల ఫ్యాక్టరీ కోసమే ఈ ప్రాజెక్టును నిర్మించడం లేదని. ఆ ప్రాంతంలోని కిన్నెరసాని ప్రాజెక్టు ద్వారా నీటి సౌకర్యం పొందవలసిన పెక్కు పరిశ్రమలలో ఎరువుల ఫ్యాక్టరీ ఒకటని అన్నారు.

ఈప్రాజెక్టు నుంచి కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి చాలా నీరు అవసరం కాగలదన్నారు.

ఎస్. ఎస్. ఎల్. సి విద్యార్థుల పరీక్షా ఫలితాల నిలుపుదల

అక్రమ పద్ధతులు అవలంబించారన్న అనుమానంపై పరీక్షా ఫలితాల ప్రకటన ఆపుచేయబడిన ఎస్. ఎస్. ఎల్. సి విద్యార్థులను గురించి నేడు అసెంబ్లీలో ప్రస్తావనకు రాగా ఆ ఫలితాల ప్రకటించడంలో జరుగుతున్న విపరీత ఆలస్యాన్ని సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఈ సందర్భంలో విద్యామంత్రికి పెక్కు అనుబంధ ప్రశ్నలు వేయబడినవి.

వాటికి విద్యామంత్రి శ్రీ పి. వి. జి రాజు సమాధానమిస్తూ 133 మంది విద్యార్థుల పరీక్ష ఫలితాలు సుమారు ఏడాది పైనుంచి నిలిపి వుంచబడినట్టు అంగీకరించారు.

దీనిపై శ్రీ భట్టం శ్రీరామమూర్తి మాట్లాడుతూ అలా చేయడం వల్ల ఆ విద్యార్థులకు చాలా యిబ్బంది కలుగగలదన్నారు. ఏదో ఒక విధంగా ప్రభుత్వం వారి కేసులను పరిష్కరించి వుండవలసిందని, అంతకాలం విద్యార్థులను అయోమయ స్థితిలో వుంచడం తగదని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సమాధానమిస్తూ ఈ విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ముందు నిబంధనలలో పేర్కొన్న విధంగా అవసరమైన విధానాన్ని అవలంబించాల్సి వున్నదన్నారు.

త్వరితంగా నీటిని పూర్తి చేయడానికి కృషి జరుగుతున్న దన్నారు

విద్యార్థుల ఎస్. ఎస్. ఎల్. సి. రిజిస్టరులో కులాన్ని గురించి అవసరమైన సవరణ చేసే విషయం విద్యాశాఖాధికారి వద్ద వుండిపోయిన కేసుల విషయాన్ని గురించి కూడా సభ్యులు విమర్శించారు.

కొన్ని కులాలవారు ఇతోధిక సౌకర్యాలకు అర్హత కలిగి వున్నారా అన్న అంశాన్ని రెవిన్యూ తదితర అధికారుల వద్ద నుంచి తెలుసుకొనవలసి వున్నందున ఈ ఆలస్యం జరుగుతున్నదని మంత్రి చెప్పారు.

దానిపై శ్రీ భట్టం శ్రీ రామమూర్తి మాట్లాడుతూ కొందరికాపుల విషయంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు దృష్ట్యా క్లర్కులలో కులాన్ని సవరించడమే ఈ సందర్భంలో జరగవలసిన పని అన్నారు

మంత్రివర్గమంచి సంతృప్తికరమైన సమాధానం రానందున శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ విద్యాశాఖ ఒక్క సవరణను మాత్రమే చేయవలసి వున్నందున ఈ ఆలస్యం క్షంతవ్యం కాదన్నారు.

శ్రీ బాబురావు ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిస్తూ ఎయిడెడ్ మానేజిమెంట్లలో పాఠశాలను వశ పరచుకొనడం ద్వారా ప్రాథమిక విద్యకు అవరోధం కలిగించడం ప్రభుత్వ విధానం కాదని, క్రమంగా వదవని పాఠశాలల విషయంలోనే ఈ ప్రశ్న ఉత్పన్నం కాగలదని అన్నారు.

ఏజెన్సీ ప్రాంతాలలోని ఎయిడెడ్ ప్రాథమికోపాధ్యాయుల వేతనాలను త్వరలో తిరిగి నిర్ణయింత వలసింగా విద్యాశాఖాధికారికి ఉత్తర్వులు జారీ చేయబడిన వన్నారు.

గుడివాడ మంచినీటి సరఫరా పథకం

శ్రీ జి రామారావు ప్రశ్నకు మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య సమాధానమిస్తూ గుడివాడ మంచినీటి సరఫరా పథకాన్ని 1959 లో ప్రారంభించారని. అనుకున్న ప్రకారమే పని సాగుతున్నదని చెప్పారు. ఒక్క రైల్వే లెవెల్ క్రాసింగ్ క్రింద భాగం మినహాయించి, మిగతా చోట్ల నిర్మాణకార్యక్రమం చాలావరకు పూర్తయినదని. రిజర్వాయరు, నీటి సరఫరా సిస్టమ్ కూడా దాదాపు పూర్తి అయినవని తెలియజేశారు.

ఈ పథకానికి మొత్తం 12 లక్షల రూపాయలకు పైగా ఖర్చు కాగలదని మంత్రి తెలిపారు.

"నీటి తీరువా రేటు హెచ్చింపు సమర్థనీయమే"

రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రాంతంలో నీటి తీరువా రేటును రెట్టింపుకు హెచ్చించడం సముచితమేనని అన్నారు.

అదనంగా భూమిశిస్తును విధించడంవల్ల వసూలు చేయవలసిన మొత్తం భూమిశిస్తులో క్రమబద్ధమైన విధానాన్ని రూపొందించే నిమిత్తం, ఈ తర్కం గైకొనబడిందని ఆయన వివరించారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ నోటీసుకు సమాధానంగా శ్రీ రామచంద్రారెడ్డి పై విషయాన్ని తెలియజేశారు. నీటి తీరువా రేట్లను రెట్టింపు చేసినందువల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్న విషయాన్ని శ్రీ వావిలాల ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

భూమిశిస్తును ఇప్పటికే అదనంగా 75 శాతానికి ప్రభుత్వం హెచ్చించినదని. నీటి తీరువా రేటును కూడా రెట్టింపు చేసినట్టయితే వ్యవసాయదారుల పరిస్థితి మరింతగా విషమించి పోగలదని శ్రీ వావిలాల తెలియజేశారు.

రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ అదనపు భూమిశిస్తు తీరువా పునఃపరిశీలన చట్టం ప్రకారం మెట్ట భూములలో ఎకరాకు 50 నయాపైసల చొప్పున విధించాలన్న సూత్రాన్ని ఆధారం చేసుకుని శిస్తు రేటును 75 శాతానికి పెంచడం జరిగిందని. ఆ విధంగానే, నీటి పారుదల సౌకర్యాలను ఆధారం చేసుకుని, వల్లపు భూముల విషయంలో శిస్తు రేటును ఎకరాకు నూరు శాతం హెచ్చించడం జరిగిందని వివరించారు.

వల్లపు భూములను నీటితో సాగుచేసినప్పుడు ఆ నీటి తీరువాపై ప్రత్యేక పన్ను విధించరని. కాని మెట్టభూములను నీటితో సాగుచేసినట్టయితే, ఆ నీటి తీరువాపై ఆంధ్రప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ఇరిగేషన్ సెస్సు చట్టం నిబంధనల ననుసరించి పన్ను విధించగలరని తెలిపారు.

ఇరిగేషన్ సెస్సు చట్ట ప్రకారం సాగుచేయబడుతున్న మెట్టభూములపై ప్రత్యేక నీటి తీరువా రేట్లు నిర్ణయించబడినవని ఆయన చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలోని మాగాణి భూములపై 1956 లో 18¾ శాతం, 1957 లో 37 శాతానికి శిస్తును పెంచారని చెప్పారు. దీనికి అనుగుణంగానే ఆంధ్ర ప్రాంతంలో నీటి తీరువా రేట్లనుకూడా, 1956 లో 25 శాతానికి, 1957 లో 50 శాతానికి పెంచారని అన్నారు.

నీటి తీరువా రేట్లు హెచ్చింపు విషయంలో రైతాంగం అభిప్రాయాన్ని తెలుసుకొనడానికి వీలుగా ప్రభుత్వం ముందుగా ఎట్టి నోటీసును ఇవ్వలేదన్న శ్రీ వావిలాల వాదన సరి అయినది కాదని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. ఈ విషయమై అభ్యంతరాలు, సూచనలను కోరుతూ ప్రభుత్వం ముందుగా ప్రాథమిక ప్రకటనను జారీ చేసిందని, ఆ తర్వాతనే నీటి తీరువా రేట్లను హెచ్చించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రెవిన్యూ బోర్డు, వివిధ జిల్లాల కలెక్టర్లు చేసిన సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే ఈ నిబంధనలను నిర్ధారించినట్టు మంత్రి వివరించారు

1962-63 సంవత్సరంలో మార్జినల్ కో ఆపరేటివ్, సబ్ మార్జినల్ కో ఆపరేటివ్ సొసైటీలకు ఋణాలను అందచేసే విమిత్తం ప్రభుత్వం12లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. ఈ ఋణాలు కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీల ద్వారా అందజేస్తారు ప్రభుత్వం అందజేస్తున్న ఈ రుణాలు పచ్చి మేడాదిలో కూడా కొనసాగగలదని మంత్రి చెప్పారు.

రాజమండ్రి-వాల్తేర్ సెక్షన్‌లో గూడ్సు బండికి ప్రమాదం

మద్రాసు, మార్చి 4 — రాజమండ్రి-వాల్తేరు సెక్షన్‌లో ఒక గూడ్సు రైలుకు ప్రమాదం సంభవించిన కారణంగా రేపు ఉదయం మద్రాసు చేరవలసిన హౌరా-మద్రాసు మెయిల్ రేపు మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఇక్కడికి చేరగలదని రైల్వే వారు నేడు విడుదల చేసిన పత్రికా వార్త తెలుపుతున్నది.

మార్చి అయిదవ తేదీ సాయంత్రం మద్రాసు చేరవలసిన హౌరా మద్రాసు ఎక్స్‌ప్రెస్ మార్చి 7 వ తేదీ ఉదయానికి చేరగలదని కూడా ఈ వార్త తెలుపుతున్నది.



విజయనగరం మహారాజా కుమార్ డాక్టర్ విజయా (ఎం.పి.) కనిష్ఠ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి కాశీ కామాక్షిదేవి వివాహ సందర్భంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ తరపున ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథదాసు బహుమతి అందజేస్తున్నప్పటి ఫొటో

కొత్త బడ్జెట్టు ప్రతిపాదనల దృష్ట్యా ధరల పెరుగుదల నిరోధం

తగు చర్యల అమలుకు ప్లానింగ్ కమిషన్ యోచిస్తున్నట్టు మంత్రి శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4—

కొత్త బడ్జెట్టును ప్రవేశపెట్టిన ఫలితంగా వినిమయ వస్తువుల ధరలు పెరిగిపోకుండా అరికట్టే నిమిత్తం గైకొనవలసిన సమర్థమైన చర్యలను గురించి ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నదని కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా తెలియజేశారు.

వ్యాపారులు ధరలను పెంచి ప్రజలను దోపిడి చేయకుండా వుండే విమిత్తం ఈచర్యలు తోడ్పడగలవని ఆయన చెప్పారు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని ధరల ఉపసంఘం సమావేశంలో ప్లానింగ్ మంత్రి శ్రీ నందా పై విషయాన్ని వెల్లడించారు.

బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఫలితంగా ఢిల్లీలో ధరలు ఏ విధంగా వున్నవో తెలియజేసే సమాచారాన్ని వచ్చే కొద్ది రోజులలో ఈ ఉపసంఘానికి తెలియజేయగలమని ఆయన అన్నారు. ఈ సమాచారాన్ని ఇట్టి, ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన దానికంటే యెక్కువగా ధరలువున్న పక్షంలో వాటిని అరికట్టడానికి వెంటనే తగు చర్యలు గైకొనగలమని మంత్రి వివరించినట్టు తెలుస్తున్నది.

దేశంలో ధరల పరిస్థితిని సింహావలోకనం చేయడానికై ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

ఇటీవల కొద్ది సంవత్సరాలుగా ప్రజల ఇబ్బందులకు కారణమవుతున్న విధంగా ధరలు పెరుగుతున్న తీరును కొత్త బడ్జెట్టును ప్రవేశపెట్టడానికి ముందు, అటు తర్వాత పరిస్థితిని సమావేశం పరిశీలించింది.

టాక్సు విధానం ప్రతిపాదనలలో ఉద్దేశించినట్టుగాక, ప్రజలనుంచి అధిక ధరలను రాబట్టు కొనాలనే ధోరణి వ్యాపారులకు వున్నట్టు ఉప సంఘం భావించింది. ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి అధిక ధరలను నిరోధించే నిబ్బంది తగినంతగా లేదని కూడా ఈ ఉపసంఘం భావించింది.

కిరసనాయిలు దాచివేస్తున్నట్టు వార్త

కిరసనాయిలును వ్యాపారులు దాచివేస్తున్నారని వార్తలు చేరుతున్నవట.

ధరల పెరుగుదలను అరికట్టడంలో మధ్యదళారులు, వ్యాపారుల తర్కలను ఒక కంట కనిపెట్టి ప్రభుత్వానికి తోడ్పడం వినియోగదారుల బాధ్యత అని శ్రీ నందా తెలియజేశారు.

ఉత్పత్తిదారుని ధరకు, వినియోగదారుల ధరకు మధ్య చాలా తేడా వుంటున్నదని. అందుచేత ఇద్దరికి నష్టంరాని విధంగా ధరలను నిర్ణయించడానికి తగు తర్కలు గైకొనడం అవసరమని ఈ సమావేశంలో భావించారు.

ప్రస్తుతమున్న మార్కెటింగ్ సౌకర్యాలు అటు ఉత్పత్తిదారునికి, ఇటు వినియోగదారునికి కూడా సంతృప్తికరంగా లేవని. ఈ సౌకర్యాలను మెరుగు పరచాలని సూచించారు.

ప్లానింగ్ కమిషన్‌లోని ధరల స్థిరీకరణ ఉపసంఘం పరిశీలిస్తున్న వస్తువుల సంఖ్యను పెంపొందించగలదని శ్రీ నందా తెలియజేశారు.

ఒరిస్సా ప్రభుత్వం వినియోగదారులకు మణుగు బియ్యం 35 రూపాయలకు అమ్ముతున్నదని అదే సమయంలో ప్రొక్యూర్‌మెంటు విధానం ద్వారా మణుగు 17 రూపాయలకు కొంటున్నదని ధరల ఉపసంఘంలోని కొంతమంది సభ్యులు ఫిర్యాదు చేశారు.

ఈ సమస్యను కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ పరిశీలన పంపాలని వారు సూచించారు.

నిర్బంధ పొదుపు పథకం కార్యక్రమం

కొత్తగా ప్రవేశపెట్టిన నిర్బంధ పొదుపు పథకంలోని అంశాలను, దాని కార్యక్రమాన్ని గురించి ఉపసంఘం పరిశీలించింది.

ఈ పథకం ప్రకారం రైతులు తమ భూమి శిస్తు నుంచి 50 శాతం డబ్బును చెల్లించవలసి వుంటుందని కొంత మంది సభ్యులు అన్నారు. అందుచేత ఈ పథకాన్ని గురించి మరింత సమగ్రంగా పరిశీలించడం సముచితమని వారు సూచించారు.

నాట్లు వేసే కాలానికి ముందుగానే వివిధ రకాలయిన వ్యవసాయ వస్తువుల ధరలను ప్రకటించాలని, దీనివల్ల రైతు తనవంటవల్ల ఎంత గిట్టుబాటు కాగలదో గ్రహించడానికి అవకాశ మేర్పడగలదని ప్రతిపాదించగా, దీనిని శ్రీ నందా, వ్యవసాయ శాఖలో మంత్రి డాక్టర్ రామ సుభగ సింగ్‌లు బలపరిచారు

ఉత్పత్తులను అధికంచేయడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉత్పత్తిదారునికి కిట్టుబాటైన ధరవచ్చే విధంగా తగు తర్కలు గైకొనాలని సమావేశం భావించింది.

శ్రీ ఎం. బాలమురళీకృష్ణ

మద్రాసు, మార్చి 4—"గాననుధాకర" శ్రీ ఎం. బాలమురళీకృష్ణ మద్రాస్ ఆకాశవాణి కేంద్రంలో ప్రొడ్యూసర్‌గా చేరారు.

అస్సాం అసెంబ్లీ మార్చి నాలుగవ తేదీన సమావేశమైనప్పుడు స్వర్గీయ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు జోహార్లు అర్పించిన పిమ్మట ఎట్టి కార్యక్రమాలు జరపకుండా వాయిదావడినట్టు షిల్లాంగ్ వార్త.

రాజేన్ బాబు నిర్యాణం

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సంతాపం

విజయవాడ, మార్చి 4 — విజయవాడ పురపాలక సంఘ అత్యవసర సమావేశం నేటి సాయంత్రం చైర్మన్ శ్రీ బుద్ధుస్ అధ్యక్షతన జరిగింది.

ఇండియా తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిర్యాణానికి సంతాపం వెలిబుచ్చుతూ ఈ సమావేశంలో ఆమోదించబడింది.

బంగారం బాండ్లలో ప్రజల పెట్టుబడి

సంతృప్తికరంగాలేని వైనం

న్యూఢిల్లీ, మార్చి 5— బంగారం బాండ్లలో ప్రజలు పెట్టిన పెట్టుబడులు తృప్తికరంగా లేనట్టు తెలుస్తున్నది. బంగారం బాండ్ల విక్రయం ఫిబ్రవరి 28 వ తేదీతో నిలిపివేశారు.

ఆలస్యంగా అందిన సమాచారాన్ని బట్టి ఏడుకోట్ల రూపాయల మేరకు బంగారం బాండ్లలో మదుపు పెట్టినట్టు తెలుస్తున్నది.

దేశంలో 1850 కోట్ల రూపాయల విలువ గల బంగారం వున్నట్టు అంచనా వేయబడింది.

కొత్త పన్నులకు రాజాజీ ప్రాతికూల్యం

కోయంబత్తూరు, మార్చి 5— కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి ప్రతిపాదించిన కొత్త పన్నులకు, స్వతంత్రపార్టీ స్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారి తన ప్రాతికూల్యత వ్యక్త పరిచారు. ఈ పన్నుల భారాన్ని ప్రజలు భరించలేరని శ్రీ రాజాజీ స్పష్టం చేశారు. శ్రీ రాజగోపాలాచారి నిన్న కోయంబత్తూరు జిల్లా స్వతంత్ర పార్టీ మహా సభలో ప్రసంగిస్తూ కేంద్ర ఆర్థికమంత్రి ప్రతిపాదించిన కొత్త పన్నులు, పేద తరగతుల వారిని కృంగదీసి వేస్తాయని చెప్పారు.

అందుకు ఆయన పెక్కు ఉదాహరణలిచ్చారు.

పన్నులపై పరిమితి విధించడంలో భారత రాజ్యాంగం విఫలమైనందుకు శ్రీ రాజాజీ విచారం వెలిబుచ్చారు.

నిర్బంధ పొదుపు పథకం గురించి ప్రస్తావించి, అంతకంటే బ్యాంకులను జాతీయం చేయడం మంచిదని ఆయన అన్నారు.

స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసాని ప్రసంగిస్తూ బడ్జెట్టు ప్రజల జీవనాన్ని అణచి వేసేదిగా ఉన్నదని చెప్పారు.

జనవరిలో జరిగిన ఇరాక్ విప్లవాన్ని ప్రతిఘటించిన అధికారుల విచారణను మంగళవారం నాడు బాగ్దాద్‌లో సైనిక సంస్థ ప్రారంభిస్తుందని లండన్ వార్త.

నేపాల్ రాజుతో ఇండియా హోం మంత్రి చర్చల సమాప్తి

ఖట్మండూ, మార్చి 4—

ఇండియా హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు నేపాల్ రాజు మహేంద్రతో తన చర్చలను పూర్తి చేశారు.

వీరిద్దరి మధ్య నేడు ఆరుసారి సమావేశం గంటసేపు జరిగింది.

చర్చల అనంతరం శ్రీ శాస్త్రి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తాము జరిపిన సంభాషణలు ప్రయోజనకరంగాను, ఫలప్రదమైనవిగాను వున్నవన్నారు.

ఇక్కడ తాము చర్చించిన కొన్ని అంశాలపై తర్వాత యింకా సంప్రతింపులు కొనసాగ గలవన్నారు.

ఈ చర్చలలో ఇండో-నేపాల్ వ్యవహారాలను గురించే కాక ఈ రెండు దేశాలకు అవసరమైన ఇతర అంతర్జాతీయ విషయాలు కూడా సమీక్షించబడినట్టు తెలుస్తున్నది.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేపాల్ పర్యటన జయప్రదమైనదని ఇక్కడి రాజకీయ వర్గాల వారు వ్యాఖ్యానిస్తున్నారు.

మంత్రుల స్థాయిలో ఈ ఉభయ దేశాల మధ్య పరస్పరం పర్యటనలు జరగడం మంచిదని నేపాల్ అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ శాస్త్రి రేపు ఇక్కడ నుంచి బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు.

దాల్వా అక్రమ సాగుదల నిరోధకచర్య

కాకినాడ, మార్చి 5—అక్రమంగా దాల్వాసాగును నిరోధించడానికి ఇక్కడొక డిప్యూటీ తహసీల్దార్‌ను నియమించారు.

ఆనుమతించని ప్రాంతంలో దాల్వాసాగు చేయువారిపై మామూలు శిస్తుకంటె ఇరవయి రెట్లు అదనంగా శిస్తును విధిస్తారు.

శిస్తుల చెల్లింపు

కరీఫ్, రాబి పంటల విషయంలో ఈనెల 15 వ తేదీ వరకు గడువు విస్తరణ

అసెంబ్లీలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 4—

భూమిశిస్తు చెల్లింపు విషయంలో రైతులకు యిబ్బంది లేకుండా వుండే నిమిత్తం కరీఫ్, రాబి పంటలపై శిస్తుల వసూలు గడువును మార్చి 15 వ తేదీవరకు విస్తరించినట్టు రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

భూమిశిస్తుకింద 91 లక్షల 93 వేల రూపాయల మేరకు, జిల్లా పరిషత్తుల కింద అయిదు కోట్ల 82 లక్షల 17 వేల రూపాయల మేరకు, జమీందార్లకు పరిహారం కింద ఒక కోటి 55 లక్షల 41 వేల రూపాయల మేరకు పద్దులను ప్రతిపాదిస్తూ 1963-64 సంవత్సరంలో భూమిశిస్తు కింద మొత్తం వసూళ్ళు 16½ కోట్ల రూపాయలు వుండగల వని అంచనా వేయబడినట్టు రెవిన్యూ మంత్రి చెప్పారు.

ఐకాయిల వసూలుకు జరిగిన ప్రత్యేక కృషిని గురించి ఆయన ప్రస్తావిస్తూ దీని ఫలితంగా అయిదుకోట్ల 39 లక్షల రూపాయలు వసూలైనవన్నారు.

మూడుకోట్ల 86 లక్షల రూపాయల మేరకుగల తక్కావి ఋణాల ఐకాయిల వసూలుకు ప్రత్యేక కృషి జరపవలసిందిగా కలెక్టర్లను ఆదేశించినట్టు ఆయన తెలిపారు.

సెలక్టు కమిటీ సిఫారసుల దృష్ట్యా పశు సామేతర కార్యకలాపాలకు ఉపయోగించే భూముల మదింపు విధానాన్ని సమన్వయ పరచే తీరిగి చట్టం ప్రతిపాదించ బడగల దన్నారు.

షెడ్యూల్డు తరగతులు, కొండజాతి వారి విషయంలో తక్కావి ఋణాలకు సంబంధించిన నిబంధనలను కొంత సడలించ నున్నట్టు మంత్రి చెప్పారు.

భూముల పంపకాన్ని గురించి రెవిన్యూ మంత్రి ప్రస్తావిస్తూ కొన్ని సందర్భాలలో తప్పుమిగతా విషయాలలో ఇక భూముల పంపకం పని నిలిపివేయబడినది. సైన్యంలో పనిచేసే వారి అవసరాల దృష్ట్యా ఈ చర్య తీసికొనవడం జరిగినదని అన్నారు.

చట్ట వ్యతిరేకంగా ఖాళీగా వున్న భూములను ఒకరు అక్రమించుకొనడానికి అనుమతిస్తడం జరుగజాలదు. అయితే వాటిని ఒకసారు పద్ధతిపై సేద్యానికి కౌలుకు ఇవ్వడం జరుగుతుందని. కాని ఆ కౌలు అనంతరం ఆ భూమిని మెరుగు పరచడానికి వాడు చేసిన పనికిగాను ఎలాటి పరిహారం యివ్వబడదని అన్నారు.

తర్వాత రెవిన్యూ మంత్రి వాతావరణ పరిస్థితులనుగురించి ప్రస్తావిస్తూ 1962-63లో మొత్తంమీద అన్ని జిల్లాలలోను పంటల పరిస్థితి సవ్యంగానే వున్నదన్నారు

అయితే, అంతకుముందు మొక్కలు నాటే సీజనులో వర్షాలు సకాలంలో కురవనందున రాయలసీమ, నెల్లూరు, విశాఖపట్టణం, మహబూబ్‌నగర్ జిల్లాలలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలమైనవన్నారు.

అయినా, సెప్టెంబరు రెండవ పక్షంలోను, అక్టోబరులోను కురిసిన అధిక వర్షాల వల్ల పరిస్థితి మొత్తం మారిపోయినదని చెప్పారు

అనంతపూరు జిల్లాలో సహాయ కార్యక్రమాల నిమిత్తం మంజూరు చేసిన సొమ్ము వివరాలను ఆయన తెలియజేశారు.

విపరీత వర్షాల వల్ల విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలలో కొన్ని భాగాలకు నష్టం వాటిల్లినదని. హైదరాబాద్, నిజామాబాద్‌లకు చాలా నష్టం కలిగిందని అన్నారు.

అగ్ని ప్రమాదాలకు గురి అయిన వారికి చేసే సహాయాన్ని 30 రూపాయలనుంచి 50 రూపాయలవరకు హెచ్చించినట్టు మంత్రి చెప్పారు.

ఈనాటి రద్దుకు సమగ్ర చట్టాన్ని తీసుకువచ్చే ప్రతిపాదన విరమించబడినదని మంత్రి చెబుతూ ఆంధ్ర ప్రాంతపు చట్టాన్నే యించు మించు అన్ని జిల్లాలలో అమలు జరుపుతున్నందున ఇలా చేయబడిన దన్నారు.

అవసరమైన చోట్ల ఆంధ్ర ప్రాంతపు చట్టాన్ని సవరించే విషయం పరిశీలనలో వున్నదని తెలంగాణ ప్రాంతంలో యిప్పటి శాసనసంస్థానే కొత్త దానిని తీసుకు రావాలని సంకల్పించబడినదని అన్నారు.

రాష్ట్రీకరణ కమిషన్ కార్యకలాపాలను మంత్రి సమీక్షిస్తూ భూమిశిస్తు నిబంధనల ముసాయిదాపై ఈ కమిషన్ తన తుది నివేదికను అందజేసినదని అది ప్రభుత్వం పరిశీలనలో వున్నదని అన్నారు.

దీనిపై రెవిన్యూ బోర్డు రిమార్కులు కోరడం జరిగిన దన్నారు.

గ్రామోద్యోగుల విషయాన్ని గురించి రెవిన్యూ మంత్రి ప్రస్తావిస్తూ ఆత్యవసర పరిస్థితి కారణంగా ప్రస్తుతానికి ఉన్నతస్థాయి కమిటీ సిఫారసుల పరిశీలన నిలిపివేయబడిన దన్నారు.

"రక్షణ కృషిలో ఇతోధికంగా పాల్గొనండి"

మంగళగిరి సభలో శ్రీ బి. ఎస్. మూర్తి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, మార్చి 4—కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నిన్న సాయంత్రం మంగళగిరి వచ్చారు.

పంచాయతీసమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఆకుల ధర్మలింగేశ్వరరావు ప్రభృతులు ఆయనకు స్వాగత మిచ్చారు.

బ్లాకు అధికారి శ్రీ వై. శివరామకష్టయ్య, సమితి సభ్యులు, సమితి ఏరియాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు.

శ్రీ మూర్తి మాట్లాడుతూ 1959 లో శ్రీ ఎస్. కె. డేగారితో కలసి వచ్చినప్పుడు సమితి కార్యక్రమాలను అమలు పరచడంలో ప్రజలు, ఉద్యోగులు ఎంతో ఉత్సాహాన్ని కనబరచారని, ప్రస్తుతం వారిలో ఉత్సాహం ఉన్నట్టు కన్పించడంలేదని అన్నారు.

సమితి సభ్యులు రక్షణ ఏర్పాట్లకు, గ్రామ రక్షణ దళాల ఏర్పాట్లకు, రక్షణ నిధి సేకరణకు ఇతోధికంగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

శ్రీ డి రమాకాంతరావు వందన సమర్పణ చేశారు.

రాజేన్ బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ జోహార్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4— ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నిర్యాణానికి సంతాపం వెలిబుచ్చిన తర్వాత వాయిదా పడింది.

రాజేన్‌బాబు మృతికి సంతాపం వెలిబుచ్చే తీర్మానాన్ని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా సభవారు ఆమోదించారు.

తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీయుతులు మర్రు మొహియుద్దీన్, జి. బ్రహ్మయ్య, డి. వి. సుబ్బరాత్తి, డి. లక్ష్మీబాయమ్మ ప్రభృతులు ప్రసంగించారు.

సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో తాను ఏకీభవిస్తున్నట్టు చైర్మన్ శ్రీ మాడపాటి హనుమంతరావు చెప్పారు.

న్యూయార్క్ కొటేషన్

న్యూయార్క్, మార్చి 4 —

ఓపెనింగ్	...	34.81
క్లోజింగ్	...	34.85

ఇండియాకు భారీ ఎత్తున ఆయుధసహాయంపై నిర్ణయం

అమెరికా ఆలస్యం పట్ల శ్రీ నెహ్రూ ఆత్రత పడుతున్నట్టు వాషింగ్టన్ పోస్టు వెల్లడి

వాషింగ్టన్, మార్చి 4—

ఇండియాకు పెద్ద ఎత్తున ఆయుధ సహాయం చేసే విషయంలో ఒక నిర్ణయం తీసుకొనడానికి ముందు అమెరికా ఏదో పరిశీలన పేరుతో కాల అహరణం చేయడంపట్ల ప్రధాని నెహ్రూ తన ఆత్రతను వెల్లడించినట్టు "వాషింగ్టన్‌పోస్టు" నేడు తెలియజేసింది.

న్యూఢిల్లీలోని "వాషింగ్టన్‌పోస్టు" ప్రధాన రాజకీయ విలేకరి ప్రధాని నెహ్రూతో ఒక ఇంటర్వ్యూ జరిపారు.

ఆ ఇంటర్వ్యూలో శ్రీ నెహ్రూ మాట్లాడుతూ చైనాతో సరిహద్దు పోరాటంలో ఇండియాకు అమెరికా మొదట్లో చాలా త్వరితంగా ఆయుధ సహాయం చేసినదని చెప్పారని, అయితే పెద్ద ఎత్తున సహాయం చేసే విషయంలో కాలహరణం కాగల పర

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్య

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5— ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ శ్రీ జైతంత్రలోహిది అధ్యక్షతన జరిగినది. వచ్చే సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ కె. ఎస్ దత్తు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్. శ్రీ ఎన్. రామాచార్, శ్రీయుతులు డాక్టర్ రమేష్‌గాంధి టి. సత్యనారాయణ. ఎస్. సత్యానందం కె. ఆర్. పట్టాభిరామ్. ఐ జి ఎ. నాయుడు సి. ఎం. నూరన్న, వాసుదేవనాయక్, రామారావు మంచెర్ల, శ్రీధర్ వామన్‌నాయక్, ఆర్. అచలోకచంద్. ఎ. ఎన్. రాజగోపాల్, పి. టి. పటక్. లక్ష్మీకాంత్ చల్వాపీ. ఆర్. ఎం. త్రివేది, టి. లాల్ జీవ్‌పాడియా. ఎం. ఎ. కరీం. రామగోపాల్ తరీద్ ప్రభృతులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

"ప్రజలలో సమైక్యం, దైవభక్తి అవసరం"

వీరవల్లిలో శ్రీ పైడిలక్ష్మయ్య వివరణ

వీరవల్లి, మార్చి 5—ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ, ధర్మదాయశాఖ కమిషనర్ శ్రీ పైడిలక్ష్మయ్య ఇటీవల ఇక్కడకు వచ్చారు. శ్రీయుతులు లంక కనకయ్య. ఎల్. పి కుటుంబరావు. ఎ. మోహనరావు (బి డి.వో.) డాక్టర్ టి. హనుమంతరావు. కనుకుర్తి వెంకటరత్నం తదితరులు శ్రీ లక్ష్మయ్యగారికి స్వాగతమిచ్చారు.

వీరవల్లిలో వేంచేసివున్న శ్రీ కొండేశ్వరస్వామి, శ్రీ వేణుగోపాల స్వామి గారలను దర్శించుకొని శ్రీ లక్ష్మయ్య పూజలు జరిపించారు.

తర్వాత స్థానిక కమ్యూనిటీ హాలులో శ్రీ కుటుంబరావు అధ్యక్షతను జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

శ్రీ తవ్వా గురునాథరావు గ్రామస్థుల తరపున శ్రీ లక్ష్మయ్యకు స్వాగత పత్రం సమర్పించారు. ప్రజలలో పుండవలసిన సమైక్యం, దైవభక్తి. ఆధ్యాత్మిక చింతన మొదలగు వాని అవశ్యాన్ని వివరిస్తూ శ్రీ లక్ష్మయ్య ప్రసంగించారు.

డిప్యూటీ కమిషనర్ శ్రీ జి సుబ్బారెడ్డి కూడ సభలో పాల్గొన్నారు. శ్రీ లంక కనకయ్య వందన సమర్పణ చేశారు. శ్రీ పైడి లక్ష్మయ్యగారి గౌరవార్థం గ్రామస్తులు విందు చేశారు.

విజయవాడ పట్టణ తెలుగు బాప్టిస్టు సంఘం

విజయవాడ, మార్చి 5—పట్టణ తెలుగు బాప్టిస్టు సంఘం ఎన్నికలు ఇటీవల పాస్టరు రెవరెండు టి. పాల్ బెంజమెన్ అధ్యక్షతన క్రింద యిస్లాంపేట బాప్టిస్టు దేవాలయంలో జరిగాయి.

శ్రీయుతులు ముప్పాళ్ళ ప్రకాశరావు (సెక్రటరీ) కుంచటి శాస్త్రి (అసిస్టెంట్ సెక్రటరీ) బూదాల బెంజమెన్ (కోశాధికారి) బూతపాటి గాబ్రియేల్ గారలతో మొత్తం 18 మందిని స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు. శ్రీ పూనూరి సమూయేలు స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

ప్రభుత్వం స్వర్ణకారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మధ్య ప్రదేశ్ మహాసభ ఆరోపించింది.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, మార్చి 5—

వెండి 1 కిలో గ్రాం	234-00
.. 10 గ్రాం	2.40

బొంబాయి మార్కెట్

అమృదం	162 50
వేరుశనగ	214.62
అవిసెగింజలు	30-25
పత్తి గింజలు	92 00

ధాన్యం

పాత అక్కుళ్ళు ధాన్యం 75 కిలో	27-50
పాత యస్. కె. కె. ధాన్యం ..	29-00
పాత 24 నెంబరు ధాన్యం ..	33-00 34-00
కొత్తఅక్కుళ్ళుధాన్యం 75 .. లుగల	23-25
పాత అక్కుళ్ళు బియ్యం 100 కిలో	57-00
పాత యస్. కె. కె. .. 100 కిలో	62-00
పాత నెంబర్లు .. 100 కిలో	73-00
కొత్త అక్కుళ్ళు .. 100 కిలో	46-00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	200-00
పాతవి	240-00
రాజమండ్రిలో కొత్తవి	180-00
పాతవి	218-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	180-00
సందువి	205-00
పాలకొల్లులో కొత్తవి	180-00
.. పాతవి	205-00

నిధి సేకరణలో ప్రత్తిపాడు సమితి ముందంజ

లక్ష్యానికి రెట్టింపు వసూలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మార్చి 5—ప్రత్తిపాడు బ్లాక్ ప్రజాక్షణ మండలి సమావేశం ఇటీవల ప్రత్తిపాడులో శ్రీ వి. జోగిరాజు అధ్యక్షత క్రింద జరిగింది. బ్లాక్‌లో రక్షణనిధి సేకరణ విషయంపై శ్రీ డి. కృష్ణమూర్తి (బి. డి. ఒ) ప్రసంగిస్తూ జనవరి 26 వ తేదీనాటికి 63,000 రూపాయలు సేకరించినట్లు చెప్పారు. 30 వేల రూపాయలు సేకరించాలని లక్ష్యం ఏర్పరచగా 63 వేల రూపాయిలు సేకరించారు. ఉగాది నాటికి మరొక 30 వేల రూపాయలు సేకరించడానికి కృషి జరుగుతున్నది.

జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎస్ దొరస్వామి రెడ్డి ప్రసంగిస్తూ కొలంబో రాజ్యాల ప్రతిపాదనను వివరించారు.

జాతీయ పొదుపుసంస్థ అర్గనైజర్ శ్రీ బి. కేశవరావు ప్రసంగించారు. గ్రామీణ పలంటర్ దళాలు, శ్రామిక రక్షణ బ్యాంకుల కార్యకలాపాల గురించి సాంఘిక విద్యా కార్యకర్త శ్రీ కె. యన్. రావు నివేదిక సమర్పించారు.

కరీంనగర్ జిల్లాలో నిధి సేకరణ

రాష్ట్ర రెవిన్యూ మంత్రికి రెండు లక్షల నిధి సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5—ఇటీవల రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి కరీం నగర్ జిల్లాలో పర్యటించిన సందర్భంలో జిల్లా కలెక్టరు, జిల్లా రక్షణ మండలి తరపున ఆయనకు 1,90,000 రూపాయలు జాతీయ రక్షణ నిధికి సమర్పించారు. ఇంత వరకు ఈ జిల్లా 17,29,507 రూపాయలు నిధికి సేకరించారు.

"సప్తగిరి శృంగ నివాస కళా సమితి"

బందరులో కొత్త నాటక సమాజం ప్రారంభం

బందరు, మార్చి 5— బందరులో "సప్తగిరి శృంగ నివాస కళాసమితి" అను కొత్త నాటక సమాజాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమాజంలో వందమంది కళాశాల విద్యార్థులు సభ్యులుగా చేరారు.

సమాజం ప్రారంభోత్సవం సందర్భంగా మేర్పాటుచేసిన సభకు శ్రీ డి. నుదర్శనరావు అధ్యక్షత వహించారు.

శ్రీ సప్తగిరి శృంగ నివాస కళాసమితికి నాటక రచయిత శ్రీ విడియాల చంద్రశేఖరరావు ప్రారంభోత్సవంచేస్తూ ఈనాడు బొత్సాహిక నాటక సమాజాలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తూ, నటులు క్రమశిక్షణ, అభ్యాసం అలవరచుకోవాలని అన్నారు.

అంతకుముందు శ్రీమతులు విజయలక్ష్మి, లలిత ప్రార్థన చేశారు.

శ్రీయుతులు ఆర్. వి. టి. పాయ్, వర్ధి వెంకటేశ్వరరావుగారలు సమితి పురోభివృద్ధిని కాంక్షిస్తూ ప్రసంగించారు.

దేశ పరిరక్షణకు ప్రజలలో ఉద్వేగ, ఉత్సాహములను రేకెత్తించే నాటకాలను ప్రదర్శించాలని సభాధ్యక్షులు సూచించారు.

అల్పాహార విందు అనంతరం శ్రీ వి. కుటుంబరావు వందన సమర్పణ గావించారు.

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ విజయవాడ అనుబంధ శాఖ కార్యవర్గ సమావేశం శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల భవనంలో డాక్టర్ సిహెచ్. గోపాలరావు అధ్యక్షతను జరిగింది. నూతన కార్యవర్గానికి శ్రీయుతులు సిహెచ్. గోపాలరావు (అధ్యక్షులు), జంధ్యాల భాస్కరశాస్త్రి (కార్యదర్శి), కె. సీతారామస్వామి (ఉపకార్యదర్శి). కె. తిరుపతయ్య (కోశాధికారి) గారలను ఎన్నుకొన్నారు ప్రభుత్వం వద్దకు రాయబారం పెళ్ళడానికి శ్రీయుతులు టి. వి. ఎస్. కలపతిరావు (ఎం. ఎల్. ఎ.). వి. వి. సుబ్బారావు (కొండవల్లి). జంధ్యాల భాస్కరశాస్త్రి. (పెదమాదూరు). సిహెచ్. గోపాలరావు. (పెదపులిపాక). కె. తిరుపతయ్య (కవిశ్వరపురం) గారలతో ప్రతినిధివర్గాన్ని ఎన్నుకొన్నారు.

న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన కవిరాజు వర్ధంతి సభలో ఉపన్యసిస్తున్న శ్రీ కొండవీటి వెంకట కవి శ్రీ కోట పున్నయ్య, కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి

"తెలుగు సాహితీ రంగంలో యుగ పురుషుడు కవిరాజు"

త్రిపురనేని వారికి శ్రీ గోపాలరెడ్డి జోహార్లు

న్యూఢిల్లీలో కవిరాజ సాహిత్య విహార్ ఆధ్వర్యాన రామస్వామిగారి వర్ధంత్యుత్సవం

న్యూఢిల్లీ, మార్చి 5—

"కవిరాజు శ్రీ త్రిపురనేని రామస్వామిగారు తెలుగు సాహిత్య రంగంలో యుగపురుషుడేగాక, తన పాండిత్య ప్రతిభను విశ్వ శ్రేయస్సు కుపయోగించిన ధన్యజీవి" అని కేంద్ర సమాచార శాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల ఇక్కడ జరిగిన కవిరాజు వర్ధంతి సభకు అధ్యక్షత వహిస్తూ వక్కాణించారు.

న్యూఢిల్లీ కవిరాజ సాహిత్య విహార్ ఆధ్వర్యాన నార్తు ఎవెన్యూ పార్లమెంటు సభ్యుల క్లబ్‌లో ఈ మహాసభ జరిగింది.

శ్రీయుతులు మందల వెంకటస్వామి. వై. ఈశ్వరరెడ్డి, జె వెంకటప్ప, సి దాసు, శ్రీమతులు వి. విమలాదేవి. టి. లక్ష్మీకాంతమ్మ. కొత్త లక్ష్మీరామురామ్ మొదలగు ప్రముఖులు అనేకమంది సభకు హాజరయ్యారు.

సాహిత్య విహార్ ప్రధాన కార్యదర్శి శ్రీ కంతర్ల రామశేషగిరిరావు స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్‌నుంచి శ్రీ కొండవీటి వెంకటకవి ప్రత్యేకాహ్వానంపై సభకు హాజరయ్యారు.

శ్రీ వెంకట కవి కవిరాజ స్మారకోపన్యాస మిస్తూ "పౌరాణిక వాఙ్మయంలోని పక్షపాత దృష్టిని, అసందర్భాలు, అపకతవకలను ప్రజల ముందుంచి సంఘానికి మహోపకారం చేసిన మహామనీషి శ్రీ రామస్వామిగారు" అని అన్నారు.

కవిరాజు పశీలనాత్మక దృష్టిని గురించి చర్చిస్తూ, హేతువాదానికి నిలువజాలని సిద్ధాంతాలను, ఆచరణలను చిన్నాభిన్నం చేయడంలో వేమన వేసిన బీజాన్ని మహావృక్షంగా పెంచి పెద్దచేసి, దాని మధుర ఫలాలను ఆంధ్ర సారస్వతానికి అందించారని, హేతువాదంలో వారికి వారే సాటి అని కూడా శ్రీ కొండవీటి కవి అన్నారు.

శ్రీ రామస్వామిగారి ప్రతి రచనలోను జాతీయత, శయ్యాసౌష్ఠవం ఉట్టిపడుతుందని ఆయన చెప్పారు.

తెలుగు సాహిత్యంలో అంతకుముందు లోపించిన హాస్యరసాన్ని వీరి రచనలలో మనం చూశామని. పరిషులు మింగని అపహాస్యంద్వారా సంఘ దురాచారాలను, బూజుపట్టిన వర్ణాశ్రమ ధర్మాలను వీరు ఖండించారని కూడా ఆయన వివరించారు.

తర్వాత సభాధ్యక్షులు డాక్టర్ గోపాల రెడ్డి ప్రసంగిస్తూ, శ్రీ రామస్వామిగారు యుగపురుషులని. ఆంధ్ర సారస్వత రంగంలో ఒక మైలురాయి అని అన్నారు.

మహాభారత విమర్శకర్త శ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, సంఘ సంస్కర్త శ్రీ వీరేశలింగం, భాషా విప్లవవాదులు శ్రీ గిడుగు రామమూర్తి. శ్రీ గురుజాడ అప్పారావు పంతులు మొదలగు సమకాలికుల ఎడురీత శ్రీ రామస్వామిగారి తెంతయో తోడ్పడిందని మంత్రి వివరించారు.

శ్రీ గోపాలరెడ్డి తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ, శ్రీ రామస్వామి గారు ఏ పార్టీకి చెందిన వారైనా, ఆయన జాతీయత మూర్తీభవించిన వ్యక్తియని. అందుకు "వీరగంధములెత్తిన నానోయ్ వీరు దెవ్వరో తెల్పుడీ"అనే వారి గేయమే ఉదాహరణమని అన్నారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ సంఘ శ్రేయస్సుకు తమ కవితాశక్తిని ధారపోసిన ధన్యజీవిమేగాక "సత్యం వద" "ధర్మం చర"అను సూక్తులను త్రికరణ శుద్ధిగా ఆచరించిన పవిత్రాంతఃకరణులు శ్రీ రామస్వామి అని అన్నారు.

న్యూఢిల్లీ కవిరాజ సాహిత్య విహార్ అధ్యక్షులు శ్రీ కోట పున్నయ్య (ఎం. పి) తమ ప్రసంగంలో కవిరాజుగారి రచనలను అర్థంచేసుకొని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా కవిరాజుగారి సిద్ధాంతాలకు న్యాయం కూర్చగలమని అన్నారు.

సభా నంతరం శ్రీ కొండవీటి వెంకట కవిగారికి సాహిత్య విహార్ వారు చందనతాంబూలాదులతో కాశ్మీర్‌శాలువా, రు110లు యిచ్చి సత్కరించారు.

శ్రీ వెంకటకవి తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేశారు. శ్రీ కంతర్ల రామశేషగిరిరావు వందన సమర్పణ చేశారు.

విశాఖట్యుటోరియల్ కళాశాల వార్షికోత్సవం

కాలేజీలోని క్రమశిక్షణకు ప్రశంస

విశాఖపట్నం, మార్చి 5— విశాఖట్యుటోరియల్ కళాశాల వార్షికోత్సవం గత నెల 24 వ తేదీన జరిగినది.

ఈ సందర్భంలో జరిగిన సభకు ప్రొఫెసర్ ఎస్. మీనాక్షిసుందరం అధ్యక్షత వహించారు.

ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. వెంకటరమణయ్య వార్షిక నివేదికను సమర్పిస్తూ ఈ కళాశాలలో 1802 మంది విద్యార్థులు ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్నారని, వారిలో 511 మంది బాలికలు కూడా వున్నారని. 57 మంది ఉపాధ్యాయులు కళాశాలలో పనిచేస్తున్నారని వివరించారు.

గత సంవత్సరం మెట్రిక్యులేషన్ పరీక్షలలో సూటికి 74 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని. 20 నుండికి ప్రథమ తరగతి లభించినదని తెలిపారు.

అధ్యక్షత వహిస్తూ ప్రొఫెసర్ మీనాక్షి సుందరం ఈ కళాశాలలోని క్రమశిక్షణను ప్రశంసించారు. ఉపాధ్యాయులు యదార్థ దృష్టితో విద్యామందిరపాలని ఉద్బోధించారు.

బహుమతులను ప్రదానం చేసిన పిదప శ్రీ పి. నరసింహారావు వందన సమర్పణలో సభ ముగిసినది.

బ్రిటిష్ పార్లమెంటరీ ఉపఎన్నికలలో పోటీ చేసేనిమిత్తం 11 మంది సైనికోద్యోగులను సర్వీసునుంచి విడుదల చేయడానికి అనుమతించలేదని సైనిక, యుద్ధ శాఖల ప్రతినిధులు మార్చి నాలుగవ తేదీన ప్రకటించి నట్టు లండన్ వార్త.

మద్రాసు-ఢిల్లీ డీలక్స్ ఎక్స్‌ప్రెస్

వారానికి మూడుసార్లు నడపాలని నెల్లూరుజిల్లా రైల్వే ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

నెల్లూరు, మార్చి 5— నెల్లూరు జిల్లా రైల్వే ప్రయాణీకుల సంఘం శ్రీ రేపాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షతను సమావేశమై మద్రాసు, ఢిల్లీల మధ్య నడుస్తున్న డీలక్స్ ఎక్స్‌ప్రెస్ బండ్లను ఈ వేసవి కాలంలో కనీసం వారానికి మూడుసార్లయినా నడపాలని అభ్యర్థించారు.

మెయిల్, ఎక్స్‌ప్రెస్ బండ్లవలె ప్యాసింజర్ బండ్లనుకూడా సక్రమంగా వేళకు నడపాలని. హౌరా ఎక్స్‌ప్రెస్‌ను కావలి స్టేషన్‌లో ఆపే ఏర్పాటు చేయాలని. హైదరాబాద్ వెళ్ళే నెల్లూరు ప్రయాణీకులకు జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో "స్లీపింగ్ కోచ్"లో అయిదు బెర్త్‌లను ప్రత్యేకించాలనికూడా తీర్మానించారు.

రిజర్వేషన్‌లు బుక్ చేసుకొనడంలో ప్రస్తుతమున్న ఏర్పాటును మార్చి, నెల్లూరు నుంచి నేరుగా మద్రాసు సెంట్రల్‌కు తంతి పంపే ఏర్పాటుచేయాలని ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

తొలి రాష్ట్రపతికి ఆంధ్రుల శ్రద్ధాంజలి

ఆంధ్రప్రదేశ్‌లో పెక్కుచోట్ల సంతాప సభలు

విజయవాడ, మార్చి 5—విజయవాడ పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో సర్దార్ మరపిళ్ళ చిట్టి అధ్యక్షతను పట్టణ కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై రాజెన్‌బాబు నిర్యాణానికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు శ్రీయుతులు గ్రంధి లక్ష్మణస్వామి. శిరిపురపు కోటేశ్వరరావు. ముత్యాల ఏసుదాసు భాగవతార్ తదితరులు ప్రసంగించారు.

9 వ మండల కాంగ్రెసు కమిటీ (శ్రీ. టి లక్ష్మణరావు అధ్యక్షతను సమావేశమై తమ గాఢ సంతాపం వెల్లడించారు.

జాతీయ బుర్ర కథల విద్యాలయంలో శ్రీ చెన్నుపాటి రామకోటయ్య గారి అధ్యక్షతను వేరొక సమావేశం జరిపారు.

ది కంట్రీ టుబాకో మర్చంట్స్ అసోసియేషన్ వారు తమ కార్యాలయంలో అత్యవసర సమావేశం జరిపి సంతాప తీర్మానం చేశారు.

పటమటలోని ప్రభుత్వ వయోజన విద్యా ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో శ్రీ పాండురంగారావు జాతీయ పతాకాన్ని దించారు.

తర్వాత శ్రీ బి. రాజేశ్వరరావు అధ్యక్షతను సంతాప సభ జరిగింది. సభలో శ్రీయుతులు ఎం. దేవదాసం. సి. ఎరుకలరెడ్డి ఎం. రామచంద్రయ్య. వై. మస్తాన్, చెంకన్న, ఎల్. రామచంద్రుడు మొదలగువారు రాజెన్ బాబుకు జోహార్లర్పించారు. శ్రీ పి. చార్లెస్ వందన సమర్పణ చేశారు.

శ్రీ విద్యానికేతన్‌లో ప్రిన్సిపాల్ అధ్యక్షతను సభ జరిగింది సానుభూతి తీర్మానం చేసిన పిదప మృతుని ఆత్మశాంతికి మౌనం పాటించారు. రాజర్షి గౌరవార్థం పాఠశాలను మూసివేశారు.

భారతీయ జనసంఘ విజయవాడ పట్టణ కమిటీ తరుపున ఒక సంతాప ప్రకటన చేయబడింది.

శ్రీ స్టేషనరీ, ఫ్యాన్సీగూడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ వారు శ్రీ కాకరపర్తి వెంకట సుబ్బారావు అధ్యక్షతను అత్యవసర సమావేశం జరిపి ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ ఒకటవ తేదీన కొట్లను మూసివేస్తూ తీర్మానం చేశారు.

పూలబావీవీధి రామాభవనంలో న్యూఫెడ్స్ ఆర్ట్ థియేటర్ వారి ఆధ్వర్యాన జరిగిన సానుభూతి సభకు శ్రీ బొట్టా సూర్యారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు భీమనవల్లి వెంకటేశ్వరరావు. ఐమ్మి అప్పారావు సభలో ప్రసంగించారు.

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, విజయవాడ శాఖ కార్యవర్గం శ్రీ దివ్వెల పిచ్చయ్యగారి అధ్యక్షతను సమావేశమై రాజెన్‌బాబు మృతికి సంతాపం ప్రకటిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించారు.

శ్రీ సత్యనారాయణస్వామి కూరగాయల చిల్లరవర్తక సంఘం కార్యనిర్వాహక వర్గం వారు శ్రీ చింతపల్లి శ్రీరాములు అధ్యక్షతను ఒకటవ తేదీన సమావేశమై రాజెన్‌బాబు మృతిపట్ల సానుభూతిగా ఆరవ తేదీన కాశేశ్వరరావు మార్కెట్‌లోని దుకాణాలన్నీ మూసివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

విజయవాడ కాశేశ్వరరావు మార్కెట్ వెజిటబుల్ ముఠా వర్కర్స్ యూనియన్ వారు తమ గాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు.

నర్సారావుపేట

ఆంధ్రప్రదేశ్ ముని సిపల్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ బొన్నాదం వెంకటచంద్రమౌళి నర్సాపురం నుంచి చేసిన ఒక ప్రకటనలో "రాజర్షి" రాజేంద్రప్రసాద్ నిర్యాణానికి సంతాపం ప్రకటించారు.

కాకినాడ

తూర్పు గోదావరిజిల్లా యాదవ యువజన సేవా సంఘం డాక్టర్ నీలాద్రిరావుగారి ఆశ్రమంలో సమావేశం జరిపి రాజెన్ బాబు ఆత్మశాంతికి ప్రార్థనలు జరిపారు.

తుని

ఆంధ్ర మునిసిపల్ నేషనల్ వర్కర్స్ యూనియన్ తుని శాఖ ఆధ్వర్యాన జరిగిన సభలో డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు జోహారులు అర్పించారు.

రాజెన్‌బాబు జీవిత విశేషాలను వివరిస్తూ వలువురు ప్రసంగించారు.

ఈ సభకు శ్రీ కోటగిరి వీరయ్య అధ్యక్షత వహించారు.

తెనాలి

స్థానిక జీవితభీమా సంస్థ ఉద్యోగుల సంఘం మార్చి ఒకటవ తేదీన కార్యాలయ ఆవరణలో సమావేశమై రాజెన్‌బాబు మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు. శ్రీ కె. కె. సోమయాజులు అధ్యక్షత వహించారు.

తెనాలి పట్టణ పౌరులు రజరంగచౌక్‌లో బహిరంగసభ జరిపి సంతాప తీర్మానం చేశారు. చైర్మన్ శ్రీ తవ్వా శ్రీరాములు అధ్యక్షత వహించిన ఈ సభలో శ్రీయుతులు బోయపాటి నాగేశ్వరరావు. అవుల గోపాలకృష్ణమూర్తి, జనార్ధన సింగ్, టి. రామాచార్యులు, రావిపాటి ఆంజనేయులు రాజర్షికి జోహార్లర్పిస్తూ ప్రసంగించారు

ఆంధ్రప్రదేశ్ పబ్లిషర్స్ ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ కోట శ్రీరాములు అధ్యక్షతను సమావేశమై తమ సంతాపాన్ని ప్రకటించారు.

ది గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ, ఇతర సిబ్బంది సమావేశమై సంతాప తీర్మానం చేశారు.

తెనాలి పంచాయతీ సమితి ఉద్యోగులు, పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారు, హిందీ ప్రేమీ మండలివారు, యువజన సంఘం వారు వేరువేరుగా సమావేశాలు జరిపి సంతాపం ప్రకటించారు.

ఘనపూర్

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మృతికి సంతాపం తెలియజేస్తు ఇక్కడ డాక్టరు రామవరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో తీర్మానం ఆమోదించారు.

ఈ సందర్భంలో సభికులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

రాజెన్‌బాబు జీవిత విశేషాలను వివరిస్తూ బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ జి. నారాయణస్వామి ప్రసంగించారు.

శ్రీయుతులు రామానుజాచారి, రాజెన్ బాబుపై వ్రాసిన పద్యాలను పఠించారు. రాజెన్‌బాబుకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వలువురు ప్రసంగించారు.

కోసూరు

దివి తాలూకా కోసూరులో మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మేకా నరసయ్య గారి అధ్యక్షతను జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో సంతాపసభ జరిపారు. విద్యార్థులు అధ్యాపకులు పూర్వేగింపు జరిపారు.

కొలకలూరు

కొలకలూరులోని హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతాప సభజరిపారు శ్రీయుతుడు పి. వెంకటప్పయ్య. పి. అచ్యుతరామయ్య గారలు ప్రసంగించారు.

రాజమండ్రి

డాక్టరు రాజేంద్రప్రసాద్ మరణానికి సంతాప సూచకంగా ఇక్కడ దుకాణాలు. విద్యాసంస్థలు మూసివేశారు.

భారతీయ జనసంఘం మాజీ అధ్యక్షులు శ్రీ ఎ. రామారావు డాక్టరు రాజేంద్రప్రసాద్ మృతికి తమ తీవ్ర సంతాపం తెలియజేస్తూ, ఆయన మరణం దేశానికి తీరనిలోటని అన్నారు.

రాజమండ్రి పట్టణ కాంగ్రెస్. పట్టణ వాణిజ్య మండలుల ఆధ్వర్యాన శ్రద్ధానంద భవన్‌లో శ్రీ అకుల సుబ్బారావు అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ యుతులు దాసరి సుబ్బారావు, ఎనుముల వెంకన్నదొర, కుడుపుడి హనుమంతరావు, వై వెంకటస్వామి, కె. రామారావు ప్రభృతులు రాజర్షికి జోహార్లర్పించారు.

విక్రమహాలులో శ్రీ దంగిశ సూర్యప్రకాశరావు అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుతులు వెన్నెటి సత్యనారాయణ, వంటెద్దు పార్వతీశం తదితరులు రాజెన్‌బాబు జీవిత చరిత్రను వివరించారు.

హిందీ ప్రేమీ మండలి వారు గౌతమీ గ్రంథాలయంలో డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు అధ్యక్షతన. చుట్టల కార్మిక సంఘం వారు శ్రీ కె ఆప్పలస్వామి అధ్యక్షతను. ప్రభుత్వ ట్రెయినింగ్ కాలేజి విద్యార్థులు. సిబ్బంది, ఐ ఎల్. టి డి. కంపెనీ సిబ్బంది. వేరు వేరు సభలు జరిపి సంతాప తీర్మానాలు చేశారు.

పట్టణ జనసంఘ కార్యవర్గం డాక్టర్ మల్లికార్జునరావు అధ్యక్షతను సమావేశమై మృతుని ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించి, సంతాప తీర్మానం చేశారు.

మునిసిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్‌కమిటీ శ్రీ కట్టూరి ప్రభాకరచౌదరి అధ్యక్షతను సమావేశమై సంతాపం వెల్లడించారు.

హనుమాన్ జంక్షన్

హనుమాన్ జంక్షన్‌లోని వివిధ వాణిజ్య మండలులు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు ఒక రోజు మూసివేశారు. అన్ని పార్టీల పతాకాలను సగం దించారు.

అన్ని పార్టీలవారు తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ మృతికి సంతాపసూచకంగా ఇక్కడ దుకాణాలు మూసివేశారు.

ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు కూడా మూసివేశారు

ఇక్కడ జరిగిన బహిరంగసభకు డాక్టరు ఎ. పి గోపాలం అధ్యక్షత వహించారు.

ఈ సభలో రాజెన్ బాబు మృతికి సంతాపం తెలియజేస్తూ తీర్మానం ఆమోదించారు.

ఆలేరు

డాక్టర్ రాజేంద్రప్రసాద్ మరణానికి ఆలేరు పంచాయతి సమితి అధ్యక్షులు. సమితి కార్యాలయం సిబ్బంది తమ గాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ. భక్త్యంజలి ఘటించారు.

ఏజంటు కావలెను

కృష్ణా జిల్లా విస్సన్నపేటలో మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు
"ఆంధ్రజ్యోతి"

"మిత్ర రాజ్యాలతో సైనిక సంధి చేసుకోవాలి"

జనసంఘ నాయకుని సూచన

రాజమండ్రి, మార్చి 5 — మనం ప్రస్తుత యుద్ధసమాధాన్ని ఎదుర్కొనడంలో, మరశక్తిని సమాయత్తపరచుకోవాలని, అందుకు స్నేహరాజ్యాలతో సైనిక సంధులు చేసుకోవాలని భారతీయ జనసంఘం మాజీఅధ్యక్షుడు శ్రీ ఎ రామారావు ఇటీవల ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ చెప్పారు.

మనస్సైనికశక్తి సమృద్ధిగా లేనప్పుడు ఇతరులనుంచే సహాయంపొందాలని ఆయన అన్నారు దేశభద్రతకుల కనగుణ్యంగా విదేశ విధానాన్ని మార్చుకోవాలని ఆయన సూచించారు.

పాలకోదేటి సూర్యప్రకాశరావు, దాసరి సుబ్బారావు, ఎనుముల వెంకన్నదొర, కుడుపుడి హనుమంతరావు, వై వెంకటస్వామి, కె. రామారావు ప్రభృతులు రాజర్షికి జోహార్లర్పించారు.

విక్రమహాలులో శ్రీ దంగిశ సూర్యప్రకాశరావు అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుతులు వెన్నెటి సత్యనారాయణ, వంటెద్దు పార్వతీశం తదితరులు రాజెన్‌బాబు జీవిత చరిత్రను వివరించారు.

హిందీ ప్రేమీ మండలి వారు గౌతమీ గ్రంథాలయంలో డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు అధ్యక్షతన. చుట్టల కార్మిక సంఘం వారు శ్రీ కె ఆప్పలస్వామి అధ్యక్షతను. ప్రభుత్వ ట్రెయినింగ్ కాలేజి విద్యార్థులు. సిబ్బంది, ఐ ఎల్. టి డి. కంపెనీ సిబ్బంది. వేరు వేరు సభలు జరిపి సంతాప తీర్మానాలు చేశారు.

పట్

భారత సైన్యాల ఆధునికీకరణ

లోకసభలో రక్షణ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5 — భారతీయ సైన్యాన్ని ఆధునికీకరణం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినదని రక్షణ శాఖ ఉపమంత్రి డి. ఆర్. చవాన్ నిన్న లోకసభలో తెలిపారు.

శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన మరొక ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ, ప్రభుత్వం పథకం వివరాలను ప్రకటించేయన్నట్టు వెల్లడి చేయడానికి నిరాకరించారు.

ఆధునికీకరణ చేయడానికి ముసాయిదా రూపొందించారా, విదేశ నిపుణులను ఆహ్వానించారా అని శ్రీ కామత్ అడిగగా రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ తోక్యం కలుగజేసుకొని అవును అని జవాబు చెప్పారు.

దీని కోసం ఒక తేదీని నిర్దేశించలేదని, ఆధునికీకరణ చేయడమన్నది చాలాకాలం పాటు కొనసాగ గలదని, క్లిష్టమైనదని ఆయన అన్నారు.

సైన్యాన్ని ఆధునికీకరణ చేయడానికి అవసరాలలో ఏవైనా చర్యలు గైకొన్నారా అని, భవిష్యత్తులో ఆయుధాలకు, ఆయుధ సామగ్రి విషయంలోను కొరత ఏర్పడితే అందుకు రక్షణ మంత్రి బాధ్యత వహిస్తారని అని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించారు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్ జవాబు చెబుతూ రక్షణ మంత్రి బాధ్యత ఎంత మేరకు వుంటుందో అంత మేరకు బాధ్యత వహిస్తానని అన్నారు.

ప్రదేశ్ హరిజన, గిరిజన హాస్టల్ మేనేజర్ల సభ

హైదరాబాద్, మార్చి 5— ఆంధ్రప్రదేశ్ హరిజన, గిరిజన హాస్టల్ మేనేజర్ల సభ 18 వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు హైదరాబాద్‌లోని గాంధీ భవనంలో జరుగుతుంది.

మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు సభను ప్రారంభిస్తారు. మంత్రిణి శ్రీమతి పద్మాలక్ష్మి కూడా సభలో ప్రసంగిస్తారు. శ్రీ వేముల కూర్మయ్య సభకు అధ్యక్షత వహిస్తారు.

పంటల తెగుళ్ళ నివారణకు సబ్సిడీలు

కేంద్రం సహాయానికి తోడు రాష్ట్రం కూడా 25 శాతం యిస్తుందని ఆర్థికమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 5—

రాష్ట్రంలో పంటల తెగుళ్ళ నివారణకు కేంద్రం యిస్తున్న 25 శాతం సబ్సిడీలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా 25 శాతం సబ్సిడీలను యివ్వదలచినట్టు నిన్న అసెంబ్లీలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

ముఖ్యమంత్రి ప్రసంగం ముగిసిన తర్వాత పెట్టాలని ప్రతిపాదించి నప్పటికీ, నిమ్మట బడ్జెట్టుపై అయిదు రోజులుగా జరిగిన సాధారణ చర్చను ఆరుట్ల కమలాదేవి ముగించారు.

చర్చకు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి సమాధానమిస్తూ ఈ మేరదిలో వంటలకు జరిగిన నష్టాన్ని గురించి తాను తక్కువ అంచనా వేసినట్టుగా చెప్పడం సబబు కాదని అన్నారు. రైతులకు అవసరమైన సహాయం చేసే నిమిత్తం అన్ని విధాలైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నదని చెప్పారు.

రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 25 శాతం సబ్సిడీలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా 25 శాతం సబ్సిడీని ఇవ్వడానికి సంకల్పించినదని ఆర్థికమంత్రి తెలియజేశారు.

గత ఏడాది లో రైతులకు 4 లక్షల 79 వేల టన్నుల రసాయనపు పెరువులను ప్రభుత్వం సప్లయి చేసిందని, ఇందులో అమ్మోనియం సల్ఫేట్ ఒక్కటే 4 లక్షలు వున్నదని ఆయన తెలిపారు.

ప్యాకేజి పథకం

సవరించిన ప్యాకేజి పథకాన్ని వచ్చే మూడేళ్ళకాలంలోను మొత్తం పది జిల్లాలలో ప్రవేశ పెట్టగలరని, దీనికి కోటి 72 లక్షల రూపాయలు వ్యయం కాగలదని చెప్పారు.

రాష్ట్రంలో విద్యుత్శక్తి ఉత్పత్తి పరిస్థితిని మంత్రి ప్రస్తావించి, ఈ రంగంపై ప్రణాళికాకాలంలో 66 కోట్ల రూపాయలను పెట్టాలని ప్రతిపాదించి నప్పటికీ, దీనిపై సుమారు 90 కోట్లను వినియోగించ గలమని తాము ఆశిస్తున్నామన్నారు.

నీరు - షాపుల వేలం పద్ధతి

నీరు షాపులను వేలం వేసే విధానాన్ని ఆర్థికమంత్రి ప్రస్తావించి, ఈ పద్ధతివల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం రావడమే గాక గీత వనివారికి ఉద్యోగావకాశాలు అధికం కాగలవని వివరించారు.

శిస్తు బకాయిలను వసూలు చేయడానికి ప్రభుత్వం శత విధాలుగా ప్రయత్నిస్తున్నదన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్ వారు కార్పొరేషన్ ఆదాయాన్ని రెండు కోట్ల నుంచి కనీసం మూడు కోట్ల వరకైనా పెంచడానికి కృషి చేయాలని ఆర్థిక మంత్రి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర హైవేస్ శాఖకు ఆదనంగా 75 లక్షలను కేటాయించామన్నారు.

చెరకు పంట విస్తారంగావున్న ప్రాంతాలలో రోడ్లను నిర్మించడానికి చెరకు పంటపై విధించిన పన్నులోనుంచి 40 లక్షల రూపాయలను కేటాయించడం సాధ్యపడదని వారు అన్నారు.

కర్నూలు జిల్లాలో రోడ్డు రవాణా జాతీయకరణ

కర్నూలు జిల్లాలో రోడ్డు రవాణా జాతీయకరణను వాయిదా వేయడం జరగదని, ఎందుచేతనంటే కొత్త బస్సులను కొనడానికి బస్సు డిపోలను నిర్మించడానికి ఇప్పటికే సుమారు కోటి రూపాయలు వ్యయమైందని ఆర్థిక మంత్రి చెప్పారు.

సింగరేణి బొగ్గు గనుల అభివృద్ధి

మరి రెండేళ్ళలో 60 లక్షల టన్నుల ఉత్పత్తి

హైదరాబాద్, మార్చి 5—తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి సింగరేణి గనులలో 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి కాగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న అసెంబ్లీలో చెప్పారు.

బడ్జెటుపై జరిగిన చర్చలో ఆయన జోక్యం కల్పించుకుని చేసిన ప్రసంగంలోని ముఖ్యభాగాలను నిన్న ప్రకటించాము. మరి కొన్ని వివరాలను ఇక్కడ పొందుపరుస్తున్నాము —ఎడిటర్.

రైలెన్సులు పొందడానికి ఎక్కువ ఇబ్బంది పడనవసరం లేదని, కాని పరిశ్రమలను స్థాపించడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేక పోవడమే పెద్దచిక్కు రాగలదని ఆయన అన్నారు. అందుచేతనే ప్రైవేట్ రంగంలో పరిశ్రమల స్థాపనను తాను అంగీకరిస్తున్నానన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి భారీ పరిశ్రమలు అధిక ప్రయోజనాలను ఇవ్వగలిగి నప్పటికి వంజారీలో వలె మధ్య, చిన్నరకం పరిశ్రమలు రాష్ట్ర మంతటా వ్యాపించడాన్ని తాను అంగీకరించ గలనని అన్నారు.

"రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి సంతృప్తికరం"

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

జాతీయ రక్షణ నిధి సేకరణలో నిర్బంధ విధానం అమలు జరుగుతున్నదని వచ్చిన ఆరోపణలను ప్రస్తావించి, ఈ విషయంలో ఇంతవరకు, జిల్లా రక్షణ సంఘాలకు గాని, అధికారులకుగాని ఎట్టి ఆదేశాలు పంపలేదని ఆయన తెలిపారు.

జిల్లా రక్షణ నిధి సేకరణ సంఘాలవారే తమ కార్యక్రమాలను రూపొందించుకొన్నారని, తూర్పు గోదావరి జిల్లాలోని పంచాయతి సమితుల వారుకూడా రక్షణ నిధి సేకరణలో పాల్గొన్నారని చెబుతూ నిధి వసూళ్ళలో అధికారుల వత్తిడి విషయమై ఆరోపణలను చేసినవారు రక్షణ నిధికి ఒక్క నయాపైసను కూడా విరాళ మివ్వని వారేనని ముఖ్యమంత్రి చెప్పారు.

ఖమ్మం జిల్లాలో కొంతమంది కమ్యూనిస్టులు, దేశంలో నేడు అత్యయిక పరిస్థితి లేదని ప్రచారం చేస్తూ, రక్షణ నిధికి విరాళాలు ఇవ్వవలసికూడా చెబుతున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటువంటి కార్యకలాపాలనుంచి ఆ కమ్యూనిస్టులను తప్పించడానికి తగు సలహా నివ్వవలసిందిగా కమ్యూనిస్టు నాయకులను ఆయన కోరారు.

కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు కలవని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి ప్రస్తావించి కాంగ్రెసు పార్టీలో గ్రూపులు ఏర్పడాలని కొంతమంది కోరుకుంటున్నారని, కాని వచ్చే మూడు, నాలుగేళ్ళ వరకు ఇటువంటివేమీ కలుగబోవని, కాంగ్రెసు పార్టీ తన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తూ పురోగమించగలదని హామీ ఇస్తున్నానన్నారు.

కాంగ్రెసులోని గ్రూపుల విషయమై మాట్లాడుతూ, దారుణంగా విభేదాలతో చీలిపోయిన కమ్యూనిస్టులకే ఈ గ్రూపులు తగి పోతవని శ్రీ రెడ్డి అన్నారు.

తాను గవర్నర్ పదవిలో నియమింపబడనన్నట్టు వచ్చిన వార్తలను ఆయన ప్రస్తావించి, ఇని కొంతమంది లేవదీసిన వదంతులు మాత్రమేనని చెప్పారు. ఈ వదంతులను విని ఢిల్లీలోని నాయకులుకూడా ఆశ్చర్యచకితులైనారని అన్నారు.

ఇలాంటి వదంతును పుట్టించే వారు రాష్ట్రాన్ని విడిచి పోవడం మంచిదని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.



ఏలూరు హిందీ మహా విద్యాలయంలో మాజీ శాసనసభ్యులు శ్రీ శీర్ల బ్రహ్మయ్య ఇటీవల ప్రమాణ పత్రాలను బహూకరించినప్పటి ఫొటో

"దేశ రక్షణ వనరులను సమీకరించాలి"

బడ్జెట్టుపై రాజ్యసభలో జరిగిన చర్చలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 5—

దేశ రక్షణకు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు వనరులను సమీకరించాలని రాజ్యసభలో నిన్న పలువురు సభ్యులు సూచించారు. కొత్త బడ్జెటు ప్రతిపాదనలను కూడా పెక్కుమంది విమర్శించారు.

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ 275 కోట్ల రూపాయల మేరకు ప్రతిపాదించిన కొత్త పన్నుల ప్రభావం, జీవన వ్యయంపై హెచ్చుగా వుండగలదని కొందరు సభ్యులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. నిరుపేద వర్గాల వారికి బడ్జెట్టు గొడ్డలిపెట్టు వంటిదని వారు అన్నారు.

శ్రీయుతులు భూపేష్ గుప్తా, (కమ్యూనిస్టు) దయాభాయ్ పటేల్ (స్వతంత్ర పార్టీ) మొదలైన ప్రతిపక్ష సభ్యులు బడ్జెట్టు ప్రతిపాదనలు ఎక్కువ భారాన్ని మోపేవిగా వున్నాయని అన్నారు.

కిరణనాయలు, కాగితం, తేయాకు, కాఫీ, పట్టులు మొదలైన నిత్యావసర వస్తువులపై కొత్త ఎక్సయిజు సుంకాలను మినహాయించాలని కాంగ్రెస్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

శ్రీ భూపేష్ గుప్తా బడ్జెట్టుపై చర్చను ప్రారంభిస్తూ 80-90 కోట్ల రూపాయల మేరకు పన్నులను తగ్గించడగునని చెప్పారు.

కంపెనీల సంపదపై పన్ను వేయడంవల్ల, బోనస్‌లపై సుంకాల రేట్లను, ప్రావిడెంట్ ఫండ్ సేకరణను హెచ్చించడంవల్ల, కంపెనీలకు యిచ్చిన ఋణాలను తిరిగి సేకరించడం వల్ల అవసరమైన వనరులను సమీకరించవలని ఆయన సూచించారు.

బర్మా, సింహళాలలో వలే బ్యాంకింగ్ వ్యవస్థలను విదేశీయుల యాజమాన్యంలో వున్న పెట్రోల్ పరిశ్రమను జాతీయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సంపన్నులైన మాజీ సంస్థానాధీశుల విషయంలో అత్యయిక పరిస్థితి వున్నంత వరకు ప్రివీపర్సులను విలీన చేయాలని ఆయన సూచించగా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ గోవిందరెడ్డి బలపరిచారు.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. కె. షా బడ్జెట్టు ప్రతిపాదనలను సమర్థిస్తూ, పౌర వ్యయంలో ఎక్కువ పొదుపు చేయవలసి వున్నదని అన్నారు.

నిర్బంధ పొదుపు పథకంనుంచి, చిన్న తరగతి రైతులను, స్వల్పదాయ వర్గాల వారిని మినహాయించాలని మరొక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శ్రీరామరెడ్డి కోరారు.

కీన్యా మంత్రివర్గంతో రాజ్యాంగ నిర్మాణ చర్చలను కొనసాగించే నిమిత్తం బ్రిటిష్ వలస వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ డంకన్ శాండ్స్ సోమవారంనాడు నైరోబీ వచ్చినట్టు వార్త.

వాతావరణం

మద్రాసు, మార్చి 5—రాగల 24 గంటలలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలలోను వాతావరణం పొడిగా వుంటుంది

శ్రీ రాజెన్‌బాబుకు వైద్య పరికరాలు పంపడంలో జాప్యం

స్వయంగా దర్యాప్తు చేయగలమని బీహార్ ముఖ్యమంత్రి హామీ

పాట్నా, మార్చి 5— డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మరణించిన రాత్రి పాట్నా వైద్య కళాశాలకు అనుపత్రినుంచి రగ్గుకునఁబంధించిన పరికరాలను పంపడంలో రెండుగంటలు ఆలస్యమయినదని వి ఎస్. వి. సభ్యుడు శ్రీ కపిల్‌దేవ్‌సింగ్ బీహార్ శాసనసభలో వైద్యశాఖ పద్దుపై చర్చ సందర్భంలో ఆరోపించారు.

ఈ విషయమై ముఖ్యమంత్రి పండిట్ వినోదానంద్ ఝా మాట్లాడుతూ, ఈ ఆరోపణపై తాము వ్యక్తిగతంగా దర్యాప్తు జరపగలమని హామీ ఇచ్చారు.

విపరీతమైన మంచు కారణంగా డమ్‌డమ్ విమానాశ్రయంలో మంగళవారం ఉదయం విమానాల రాక పోకలకు అంతరాయం కలిగినట్టు కలకత్తా వార్త.

సరిహద్దులో సంఘసేవా కార్యక్రమం

శ్రీ జయప్రకాశ్ అధ్యక్షతన సమన్వయ సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 5—దేశ సరిహద్దులలో సంఘసేవ చేయడానికి 11 మంది సభ్యులతో ఒక సమన్వయ సంఘం ఏర్పాటు చేశారు. దీనికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షుడు.

గాంధి స్మారకనిధివారు ఈ సమన్వయ సంఘానికి రెండులక్షల రూపాయలు కేటాయించినట్టు సంఘం కార్యదర్శి ద్వారా తెలిసింది.

సర్వసేవా సంఘం, కస్తూరిబా ధర్మసంస్థ కూడా ఈ సమన్వయ సంఘాలతో సహకరిస్తున్నవి.

వలంటీర్‌లను ఎన్నిక చేయడానికి వివిధ కేంద్రాలలో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వలంటీర్‌లను సరిహద్దులలో సంఘసేవ చేయడానికి సంవత్సరం నుంచి అయిదేండ్ల వరకు వినియోగిస్తారు.

ఫిజియాలజీ ఇన్‌స్టిట్యూట్

మద్రాస్‌లోనే స్థాపిస్తారని శ్రీ భాటియా వివరణ

మద్రాస్, మార్చి 4—శరీరశాస్త్రం, దానికి అనుబంధమైన ఇతర శాస్త్రాలకు సంబంధించిన ఇన్స్టిట్యూట్‌ను రక్షణ శాఖవారు మద్రాసులోనే నెలకొల్పుతారని, దానిని మరొక చోటుకు తరలించే ప్రతిపాదనలేదని లెఫ్టినెంట్ జనరల్ శ్రీ యస్. పి. భాటియా నేడిక్కడ చెప్పారు.

శ్రీ భాటియా ఈ ఇన్‌స్టిట్యూట్ గౌరవ డైరెక్టర్. నగరంలో ఇన్స్టిట్యూట్ నెలకొల్పే స్థలం విషయంలో కొద్ది రోజులలో అంతిమ నిర్ణయం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాజెన్‌బాబు నిర్యాణం

పాకిస్తాన్ ప్రెసిడెంట్ సంతాప సందేశం

కరాచి, మార్చి 5— డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మరణానికి సంతాపం తెలియజేస్తూ పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయుబ్‌ఖాన్, భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు సందేశం పంపారు.

రాజెన్‌బాబు మరణం ఇండియాకు తీరని లోటని ఆయన ఆ సందేశంలో పేర్కొన్నారు.

ప్రధానినెహ్రూతో వాజ్‌పాయ్‌భేటి

న్యూఢిల్లీ, మార్చి5— రాజ్యసభలోని జనసంఘ నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ నేడు ప్రధాని నెహ్రూనుకలుసుకొని చైనా-ఇండియా సరిహద్దు వివాదాన్ని మధ్యవర్తిత్వానికి నివేదించడం ప్రమాదాలతో కూడుకొన్న వ్యవహారమని చెప్పినట్టు తెలుస్తున్నది.

స్వర్గీయ రాజేంద్ర ప్రసాద్ అస్థికల ఊరేగింపు

పాట్నా, మార్చి 5— స్వర్గీయ రాజేంద్ర ప్రసాద్ అస్థికలను గంగా, సరయు, త్రివేణి సంగమంలో నిమజ్జనం చేసే నిమిత్తం హరిద్వార్, వారణాసి, అయోధ్య, అలహాబాద్‌లకు తీసుకొని వెళ్ళడానికై, అస్థికలతో వున్న నాలుగు పేటికలను నిన్న సదాఖత్ ఆశ్రమంనుంచి ఊరేగింపుగా పాట్నా రైల్వే స్టేషన్‌కు తీసికొనివెళ్ళారు.

సాయంకాలం అరగంటలకు ఊరేగింపు బయలుదేరడానికి ముందు సదాఖత్ ఆశ్రమంముందు, ఆశ్రమవాసులు, పసాలీ కటూ బసభ్యులు, బిహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పండిట్ రాజేంద్ర మిశ్రా ప్రభృతులు ప్రార్థనలు సలిపారు.

ప్రార్థనానంతరం ముఖ్యమంత్రి పండిట్ వినోదానందఝా, ఆర్థిక మంత్రి శ్రీ బి. సి. పటేల్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు పండిట్ రాజేంద్ర మిశ్రా, భారతయువక సమాజ్ బీహార్ శాఖ ఉపాధ్యక్షులు శ్రీ జె. ఎన్. చేబె, ఆశ్రమవాసులు అస్థికలున్న పేటికలపై పుష్పగుచ్ఛాలు వుంచారు.

బరెల్లీలో రాజెన్‌బాబుకు స్మారక చిహ్నం

ఏర్పాటు చేయడానికి ప్రజా సంస్థల కృషి

బరెల్లీ, మార్చి 5 — మాజీరాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పేరిట ఇక్కడొక స్మారక చిహ్నం నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకు తగినస్థలం కోసం రెండు ప్రజాహిత సంస్థలు సంయుక్తంగా కృషిసల్పుతున్నవి.

ఆ స్మారక చిహ్నంలో వుంచడానికి రాజెన్‌బాబు అస్థికలు యివ్వవలసిందిగాకూడా వారు అర్థించారు.

ఇండో—పాక్ సరిహద్దులో పొంగరవాణను నిరోధించే సందర్భంలో పోలీసులు ఫిబ్రవరిలో 104 మందిని అరెస్టు చేసినట్టు అమృత్‌సర్ వార్త.

రైల్వేల నిర్వహణలో పొదుపరితనం

సాధించడానికి రైల్వే శాఖను పునర్నిర్మాణం చేయాలని లోకసభలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 5—

రైల్వేల నిర్వహణలో సామర్థ్యాన్ని, పొదుపరితనాన్ని హెచ్చింపజేసే నిమిత్తం రైల్వే పరిపాలనా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని లోకసభలో నిన్న పలువురు సభ్యులు సూచించారు.

అత్యయిక పరిస్థితిలో రైల్వేలు నిర్వహించిన పాత్రను దాదాపు నిన్నటి చర్చలో పాల్గొన్న సభ్యులు అందరూ ప్రశంసించారు.

ఆంగ్లో - ఇండియన్ నాయకుడు శ్రీ ఫ్రాంక్ అంథోనీ మాట్లాడుతూ, బొగ్గుకు సంబంధించిన లక్ష్యాలను రైల్వే బడ్జెట్టులో తక్కువగా అంచనా వేశారని అన్నారు.

రైల్వేలు తమ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా నిర్మించుకొనేంతవరకు జనరల్ రెవిన్యూలకు అవి తోడ్పడడాన్ని ఆయన వ్యతిరేకించారు.

రైల్వేల నిర్వహణ గురించి పరిశీలన జరపడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెచ్. సి. మాథుర్ సూచించారు.

రైలు రవాణా రేట్లపై ప్రతిపాదించిన సర్‌చార్జీలవల్ల సభ్యులు అంతగా సుముఖత్వాన్ని చూపలేదు. పెరిగిన రేట్లకు న్యాయమైన ప్రాతిపదికను సమకూర్చే నిమిత్తం రవాణా రేట్ల నిర్ధారణాన్ని గురించి అప్పుపప్పుడు పరిశీలన జరపాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భగవత్ ఝా ఆజాద్ విజ్ఞప్తి చేశారు.

ఎక్కువ పొదుపు చేసినట్టయితే సర్‌చార్జీలను విధించ నవసరం లేదని శ్రీ డి. ఎన్. తివారీ చెప్పారు.

జంట రైలు మార్గాల నిర్మాణం, కార్మికులతో సత్సంబంధాలు, మీటర్ గేజ్‌లను బ్రాడ్‌గేజ్‌లోనికి మార్చిడి, మొదలైన నానాటి గురించి కూడా సభ్యులు పెక్కుసూచనలను చేశారు.

"కొత్త పన్నులు నిరసిస్తూ సభలు జరపండి"

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజాజీ సూచన

కోయంబత్తూరు, మార్చి 4—ప్రజలు బహిరంగ సభలు జరిపి, ప్రభుత్వ కొత్త పన్నుల ప్రతిపాదనలను నిరసిస్తూ తీర్మానాలు చేయాలని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు.

శ్రీ రాజగోపాలాచారి నిన్న ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ ప్రజలు ఆ విధంగా చేస్తే ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను ఉపసంహరించుకొంటుందని అన్నారు.

ఈ బడ్జెట్ ప్రతిపాదనలు పరిశ్రమల వాణిజ్యం, వ్యయసాయాలకు విఘాతం కలిగిస్తాయని శ్రీ రాజాజీ విమర్శించారు.

ఈ సంవత్సరం రక్షణపై జపాన్ 241 243 మిలియన్ ఎన్‌లను అర్పు చేయడానికి బడ్జెట్టులో అవకాశాన్ని కల్పించినట్టు టోక్యో వార్త.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, భూర్గంపాడు, ఖమ్మం జిల్లా.

యీ దిగువ నుదహరింపబడిన పనులు చేసిన టెండర్లు శ్రీ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, పంచాయతీ సమితి, భూర్గంపాడు వారిచే తేది 12-3-63 మధ్యాహ్నం 3 గం॥ వరకు తీసుకొనబడును టెండరు గ్రూపులో నుదహరించిన ఒకదానికి గాని, లేక అన్నింటికి గాని పంపవచ్చును. గ్రూపు నెంబరు స్పష్టముగా టెండరు కవరు మీదను మరియు టెండర్ల పేపరు మీదను తెలియపర్చవలెను.

క్ర. నెం.	పని పేరు కాల పరిమితి	ఎస్టిమేటు మొత్తము	దరావతు సొమ్ము	టెండరు నెట్టు ఖరీదు	తేదీ
1.	భూర్గంపాడు గ్రామములో పోస్టాఫీసు నుంచి మెయిన్ జంక్షన్ వరకు తారు రోడ్డు నిర్మాణము పొడవు 1070 అ.	10,200 (కంట్రాక్టు యమౌంటు 9,950)	250/-	3/-	

పై నుదహరింపబడిన పనులు భూర్గంపాడు గ్రామమునందు జరుగును. టెండరు పెట్టదలచువారు పై నుదహరింపబడిన దరావతు సొమ్ము యీ క్రింది బాతాలో సబ్-ఖజానా భూర్గంపాడునందు కట్టవలెను.

T. II. Deposits and advances deposits not bearing interest 3-other deposits of locul funds C-other funds (iii) b. Panchayati Samithi funds, Burgampahad.

టెండరు నెట్టు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

టెండరు పారములు, నోటీసులు మరియు తదితర విషయములు పంచాయతీ సమితి, భూర్గంపాడువారి కార్యాలయమునుండి రు. 3/- లు కట్టినయెడల కార్యాలయపు పని సమయాలలో లభ్యమగును. అనగా 10-30 గం. మొదలు సాయింత్రం 5 గం. వరకు.

బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్,
భూర్గంపాడు.

పద్మిని పిక్చర్సు
పెంపుడు కూతురు
నిర్మాత-దర్శకుడు: బి. ఆర్. పంతులు. విజయా రిలీజ్

కమీషన్ ఏజంట్లు కావలెను
బ్యాంకింగ్ కంపెనీ
షెల్ అగ్రికల్చరల్ కెమికల్సు అనగా ఎండ్రిన్, ఎండ్రక్సు మొదలగు వ్యవసాయ మందులను తూర్పు గోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో కమీషను ఏజంట్లుగా పనిచేయదలచినవారు మార్చి 1963 నెలాఖరు లోపుగా ఈ దిగువ చిరునామాతో ఉత్తరముల ద్వారా గాని, స్వయముగా వచ్చి గాని సంప్రదింప గోరుచున్నాము.
ఇట్లు,
శ్రీ భాస్కర ఆటో మోబైల్స్ & జనరల్ ఏజెన్సీస్,
'శ్రీ రామదాసు బిల్డింగ్సు', పోస్టుబాక్సు నెం. 42,
కాకినాడ.

8-3-63 నుండి మ్యాట్నీతో ప్రారంభం
నెల్లూరు - శ్రీ వినాయక సినిమా
శతదినోత్సవాలు జరుపుకున్న చిత్రం

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Maria Venkateswara Rao.